SCAN ME

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## ప్రఖ్యాత కోచ్ జస్పాల్ రాణా కన్నుమూత

- క్రీడారంగానికి తీరని లోటని ప్రధాని నరేంద్ర మోడీ సంతాపం

2

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 24 | శనివారం, 13 జూన్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 24 | SATURDAY, JUNE 13, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |

### మీనాక్షి నామినేషన్ తిరస్కరణ

# అప్రజాస్వామికం

- శాంతిభద్రతల కారణంగానే ఏపీ డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సభకు అనుమతి నిరాకరణ
- తెలంగాణలో ఎవరైనా రాజకీయం చేసుకోవచ్చు
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పక్కా తెలంగాణ ద్రోహి
- తెలంగాణ కోసం ఏ ఒక్క మంచి పని చేయలేదు
- కెటిఆర్ చెప్పినట్లల్లా ఢిల్లీలో డ్రామాలు ఆడుతున్నాడు
- హిట్లర్ ఆదర్శమని ఎవరైనా చెబుతారా
- మీనాక్షి సీట్ చోరీకి బిజెపి కుట్ర రాజకీయాలు
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్
- ఢిల్లీలో కాంగ్రెస్ నేత రాహుల్‌తోనూ భేటీ



న్యూఢిల్లీ/హైదరాబాద్, జూన్12 (వార్త వేదిక సూర్య):

తెలంగాణకు వచ్చేందుకు.. వెళ్లేందుకు.. పోటీ చేసేందుకు.. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛ ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎవరు ఎక్కడైనా రావచ్చు.. పోవచ్చన్నారు. ఇందుకు పవన్ కళ్యాణ్ అతీతుడు కాదన్నారు. న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడినందునే.. పవన్ కల్యాణ్‌పై తమ మంత్రులు మాట్లాడారన్నారు. తెలంగాణకు వచ్చివెళ్లేందుకు.. పోటీ చేసేందుకు పవన్ కల్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛ ఉందన్నారు. ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడినందునే పవన్ విషయంలో మా మంత్రులు స్పందించారు. శాంతి భద్రతల కారణంతోనే ఆయన సభకు అనుమతి ఇవ్వలేదు. ఏపీలో చాలాసార్లు జగన్ సభలకు అనుమతి ఇవ్వలేదు. ఎందుకు అనుమతి ఇవ్వలేదో పవన్‌కల్యాణ్ చెప్పాలన్నారు. తనకు హిట్లర్ ఆదర్శం అని తానెప్పుడూ చెప్పలేదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఉన్నవారు ఎవరైనా.. హిట్లర్ తమకు ఆదర్శం అని చెబుతారా? అని ప్రశ్నించారు. పార్టీ అధిష్ఠానంతో జరిగిన సమావేశంలో మంత్రివర్గ విస్తరణపై చర్చ జరగలేదని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీతో జరిగిన భేటీలో తనను ఆయనే కౌగిలించుకున్నారని.. తాను కౌగిలించుకోలేదని సీఎం రేవంత్ వెల్లడించారు. తెలంగాణపై మిగతా 2లో..

### సమ్మక్క, సారక్క బ్యారేజ్‌కు

# మార్గం సుగమం

**ప్రాజెక్టు ఎన్‌ఓసీ కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చొరవ**

- అంతర్‌రాష్ట్ర సత్సంబంధాలతో ప్రాజెక్టు అనుమతులకు వేగం
- సర్వే ఖర్చుల కోసం రూ.9,883 కోట్లు విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం
- ముంపు ప్రభావిత భూములకు చట్టబద్ధ పరిహారం చెల్లించేందుకు సిద్ధం
- 4.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు భారీ ఊతం
- రామప్ప‘పాకాల లింక్ కాలువ ద్వారా అదనంగా 30వేల ఎకరాలకు సాగునీరు
- దేవాదుల ఆయకట్టు స్థిరీకరణతో పాటు వందల గ్రామాలకు తాగునీటి ప్రయోజనం
- ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయితో మంత్రి ఉత్తమ్ భేటీ
- సానుకూలంగా స్పందించిన ఛత్తీస్‌గఢ్ సిఎం



హైదరాబాద్, జూన్12 (వార్త వేదిక సూర్య):

గోదావరి నదిపై నిర్మించతలపెట్టిన సమ్మక్క, సారక్క బ్యారేజ్/ సమ్మక్క సాగర్ ప్రాజెక్టు అనుమతుల సాధనలో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక ముందడుగు పడిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడించారు. గురువారం రాత్రి హైదరాబాద్‌కు వచ్చిన ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి తో హైదరాబాద్‌లోని పార్క్ హయత్‌లో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఘనంగా స్వాగతించారు. అనంతరం రాష్ట్ర నీటి పారుదల శాఖ ఇంజినీరింగ్ అధికారుల బృందంతో కలిసి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రితో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఛత్తీస్‌గఢ్? తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంలో నిర్మించ తలపెట్టిన సమ్మక్క?సారక్క ప్రాజెక్టుపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రాజెక్టు డీపీఆర్‌ను కేంద్ర జల సంఘం తుది పరిశీలనకు తీసుకెళ్లేందుకు అవసరమైన అభ్యంతర రహిత పత్రం, ఎనఓసీ జారీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం తరఫున మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారిక విజ్ఞాపన పత్రాన్ని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రికి సమర్పించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గోదావరి జలాల వినియోగం, పెండింగ్ నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి, రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రత కల్పించడం వంటి అంశాలకు అత్యున్నత మిగతా 2లో..



## 25 నుంచి ఇంటింటి సర్వే

2 లో..

- ‘సర్’ ప్రక్రియకు పార్టీలన్నీ సహకరించాలి
- రాజకీయ పార్టీల నేతలతో ఎన్నికల కమిషనర్ సుదర్శన్‌రెడ్డి




## గ్లోబల్ లాజిస్టిక్స్ డెస్టినేషన్‌గా తెలంగాణ

2 లో..

- షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్ సదస్సులో శ్రీధర్ బాబు





## కేంద్రం పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్
- యాదగిరిగుట్టలో ఘనంగా పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్–2026 సమారోప కార్యక్రమం

2 లో..

# నియంత పాలనకు రోజులు దగ్గరపడ్డాయి

- ఇతర రాష్ట్రాల్లోలాగే తెలంగాణలోనూ కాంగ్రెస్ ఖతం
- కాంగ్రెస్ పార్టీకి ఈసారి డిపాజిట్లు కూడా దక్కవు
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు జోస్యం



కరీంనగర్, జూన్ 12 (వార్త వేదిక సూర్య):

రేవంత్ రెడ్డి నియంత పాలనకు రోజులు దగ్గరపడ్డాయని బీఆరఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు హెచ్చరించారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు. తమిళనాడు, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు అధికారం కోల్పోయాయని గుర్తు చేశారు. తెలంగాణలో కూడా అదే జరగబోతోందన్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి పాలనపై మరోసారి నిప్పులు చెరిగారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో నిర్వహించిన బీఆరఎస్ కార్యకర్త ల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి.. జూబ్లీహిల్స్ ప్యాలెస్ చాలదని వంద కోట్ల రూపాయిలతో ఇంకో ప్యాలస్ నిర్మించారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటి సమీపంలో మిగతా 2లో..

### మీనాక్షి వ్యవహారంపై

# సిట్ వేయగలరా?

- ఉప్పందించిన కాంగ్రెస్ నేత ఎవరో గుర్తించండి
- రేవంత్‌కే ఫ్యూచర్ లేదు..ఇక ఫ్యూచర్ సిటీ ఎక్కడ
- మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



హైదరాబాద్, జూన్12 (వార్త వేదిక సూర్య):

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిదానికి సిట్ వేస్తుంది కదా.. ఆ పార్టీ నాయకురాలు వినాక్షి నటరాజన్ అంశంపైన కూడా సిట్ వేయాలని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వినాక్షి నటరాజన్‌ను రాజ్యసభకు వెళ్లకుండా అడ్డుకున్న అంశంపై ఆయన స్పందించారు. బీజేపీలో ఎవరికి ఫ్రెండ్స్ ఉన్నారో వినాక్షి నటరాజన్ అంటే ఎవరికి కోపం ఉందో వాళ్లే కేసు గురించి ఎన్నికల కమిషన్‌కు చెప్పి ఉంటారన్నారు.విడియాతో కేటీఆర్ చిట్ చాట్‌లో తన అభిప్రాయాలను వెల్లడించారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీలో ఉన్న ’బ్లాక్ షీప’ ఎవరో కనుక్కోవాలి. కాంగ్రెస్ పార్టీ అంటేనే కంపు. అలాంటి కాంగ్రెస్ కంపులో ద్రోహాల పార్టీ అంశంలో మమ్మల్ని ఎందుకు లాగుతున్నారు? వినాక్షి నటరాజన్ అంటే పడని వారే ఈ పని చేశారు. వినాక్షి నటరాజన్‌కి తెలంగాణ కాంగ్రెస్‌లో ఎవరు వ్యతిరేకులో ప్రజలందరికీ తెలుసన్నారు. ముమ్మాటికీ ఆయన చేసిన పనినే ఇది. కాంగ్రెస్ పార్టీనే కుట్రలు చేసుకొని అందులో ప్రతిపక్షాలను ఎందుకు లాగుతున్నారో తెలుసుకోవాలి. కాంగ్రెస్ పార్టీలో పదవులు, డబ్బులకే వస్తున్నాయని షబ్బీర్ అలీ చెప్పినందుకు అభినందనలు. షబ్బీర్ అలీ ఇప్పటికైనా ఉన్న వాస్తవాన్ని ప్రజల ముందు మిగతా 2లో..



### ‘సర్’ ప్రక్రియ..

# ఓ భూతం

- చట్టం ముసుగులో దెబ్బకొట్టే యంత్రం
- విద్యుత్ రంగ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు
- సోలార్ పవర్ ప్లాంట్ శంకుస్థాపనలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం, (వార్తా వేదిక సూర్య)-జూన్ 12:

‘సర్’ అనేది భయంకరమైన ఒక భూతమని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభివర్ణించారు. చట్టం అనే ముసుగులో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన దొంగ దారి ఎసఐఆర్ అని తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా ఏదులాపురంలో బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. అధికారులు ముందు ఓటు మ్యాపింగ్ చేస్తారని పేర్కొన్నారు. గ్రామంలో ఓట్లు తొలగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలంటూ బూత్ లెవల్ ఏజంట్లకు ఆయన స్పష్టం చేశారు. వివిధ కారణాలతో ఓట్లు తొలగిస్తారని బూత్ లెవల్ ఏజంట్లను అప్రమత్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ప్రాంతాల్లో ఓటర్ లిస్టు పేరుతో ఓట్లు తొలగిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎసఐఆర్ ద్వారా రెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలను కేంద్రం ఓడించిందని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. ఓట్ల తొలగింపును తిప్పి కొట్టాల్సిన బాధ్యత బీఎలఏలదేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఉన్న అభిమానం కాపాడుకుంటే చాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ లబ్ది పొందాలని చూస్తే.. దానిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మిగతా 2లో..

## యధాతథంగా సింగరేణి మెడికల్ బోర్డు

- పారదర్శకంగా, వివాదరహితంగా నిర్వహించండి
- అధికారులను ఆదేశించిన డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



2 లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శనివారం
13 జూన్, 2026
సంపుటి: 2 | సంచిక: 24
Follow:

## 'సర్' ప్రక్రియ.. ఓ భూతం

(మొదటి పేజీ తరువాయి)

మనందరిపై ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలి?పారు. రాజ్యసభ అభ్యర్థిగా వినాక్షి నటరాజన్‌కు టికెట్ ఇస్తే బీజేపీ గెలవదని తెలిసి కూడా ఆ పార్టీ అభ్యర్థిని పెట్టిందని చెప్పారు. తెలంగాణాలో ఎఫఐఆర్ ఉందని అన్యాయంగా వినాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. ఇంతకు ముందు ఓట్లు దొంగిలించారని.. ఇప్పుడు సీట్లు దొంగిలించారని బీజేపీ తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. సీబీఐ, ఈడీ పేరుతో గెలిచిన వారిని.. వారి వైపు తిప్పుకునేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ చూస్తుందని మండిపడ్డారు. ఇలాంటి సమయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి మనమంద రం అండగా ఉండాలని పార్టీ శ్రేణులకు మంత్రి పొంగులేటి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కుట్రలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ సైనికుడిలా కష్టపడి ఓటు పోగొట్టకుండా జాగ్రత్త పడాలని బీఎలఏలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు.

### విద్యుత్ రంగ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు

విద్యుత్ రంగ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తిరుమలాయపాలెం 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో రూ.3 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న 0.8 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ కు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రానికి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేదల సంక్షే మం, అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. గతంలో విద్యుత్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తె లిపారు. గత రెండున్నరేళ్లలో పాలేరు నియోజ క వర్గంలో విద్యుత్ శాఖకు సంబంధించి అభివృద్ధి పనుల కోసం రూ.37.38 కోట్ల వ్యయం చేసినట్లు వెల్లడించారు. ఇళ్లపై నుంచి వెళ్లే హైటెన్షన్ విద్యుత్ లైన్ల కారణంగా దశాబ్దాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తోంద న్నారు. రూ.9 కోట్ల వ్యయంతో మదు సబ్‌స్టే షన్ల పనులు చేపట్టినట్లు తెలిపారు. అర్హులైన వారికి రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎసఈ శ్రీనివాసాచారీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నియంత పాలనకు రోజులు దగ్గరపడ్డాయి

(మొదటి పేజీ తరువాయి)

దిగడానికి హెలికాప్టర్ చాలదని ఐదు కోట్ల రూపాయిల తో ఎయిర్ బస్ తెచ్చుకుంటున్నారని మండి పడ్డారు. ఫుట్ బాల్ సోకుల కోసం మెస్సీకి రూ.100 కోట్లు ఖర్చు పెట్టారని ఆరోపించా రు. అందాల పోటీల కోసం మరో రూ.100 కోట్లు ఖర్చు చేశారన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగితే ఇక్కడి నుంచి అక్కడికి మటలు పంపటానికి నగదు ఉంటుందని, కానీ విద్యార్థులు, రైతులకు ఇవ్వటానికి మాత్రం డబ్బులు ఉండవా అంటూ సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు చురకలంటించారు. కాంట్రాక్టర్లకు బిల్లులు ఆపి రైతుబంధు నిధులు విడుదల చేయాలని బీఆరఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బీఆరఎస్ అధికారంలో ఉన్నప్పుడు కరోనా సమయంలోనూ కేసీఆర్ రైతుబంధు ఇచ్చారని.. ఇప్పుడు సీఎం రేవంత్‌కు ఏమైందని ప్రశ్నించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మొదటి ఏడాది రైతుబంధు పూర్తిగా ఎగ్గొట్టారు. రెండోసారి మదు ఎకరాలకు, మడోసారి రెండెకరాలకే ఇచ్చారు. మొత్తం రూ.20వేల కోట్లు ఎగ్గొట్టి రుణమాఫీ చేశామని చెబుతున్నారు. కేసీఆర్ క్రమం తప్పకుండా రైతుబంధు ఇచ్చారు. 45 రోజుల్లో రూ.9వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు గతంలో సిద్దిపేటలో సీఎం రేవంత్ ప్రకటించారు. 65 రోజులు పూర్తయి నా ఇంకా పడలేదు. దేశవ్యాప్తంగా ప్రశంస లందుకున్న రైతు బీమా పథకం కూడా బం ద్ అయింది. ఎలఐసీకి ప్రభుత్వం ప్రీమియం చెల్లించక పోవడంతో ఆ పథకం నిలిచిపో యింది. రైతు చనిపోతే ఆ కుటుం బానికి అందాల్సిన బీమా కూడా రావడం లేదు. ఎరువులకూ ఇబ్బందులు తప్పడం లేదు. వడ్లు, మక్కలు విక్రయానికి రైతులు పడిగాపు లు కాశారు. సంచులు చెదలు పట్టి నా వడ్లు కొనే పరిస్థితి లేకుండా పోయింది. 24 గంట ల ఉచిత కరెంటూ పోయింది. కాంగ్రెస్ నేత లు అబద్దాలు చెబుతున్నారు. రైతులు ఆ పార్టీకి ఓటేసే పరిస్థితి లేదన్నారు. విద్యా ర్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, మహిళలకు రూ.2,500, రూ.4వేల చొప్పున పింఛను ఇవ్వడం లేదు. ప్రభుత్వ సొమ్ము రూ.100 కోట్లతో సీఎం క్యాంప్ ఆఫీస్ నిర్మించుకు న్నారు. అందాల పోటీలు, ఫుట్‌బాల్ సోకులకు నిధులు ఉంటాయి కానీ.. ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతుబంధు, రైతుబీమాకు ఉండవా? రైతులకు డబ్బు ఇచ్చేందుకు రేవంత్‌కు మనసు రావడం లేదు.

# మీనాక్షి నామినేషన్ తిరస్కరణ అప్రజాస్వామికం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రం వివక్ష చూపుతోందని సీఎం రేవంత్ ఆరోపించారు. బీఆరఎస్ కార్య నిర్వాహక అధ్యక్షు డు కేటీఆర్ ఆదేశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాటిస్తున్నారని విమర్శించారు. పలు ప్రాజెక్టుల కు నిధులు విడుదల కాకపోవడానికి కిషన్‌రెడ్డే కార ణమని మరోమారు కుండబద్దలు కొట్టారు. రీజినల్ రింగ్ రోడ్డుకు కూడా కిషన్‌రెడ్డి అడ్డుపడ్డారని గుర్తు చేశారు. తుమ్మిడిహెట్టి కోసం మహారాష్ట్ర సీఎంతో కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. తెలంగాణ కోసం ప్రధానితో ఒక్కసారైనా మాట్లాడా రా అని కిషన్‌రెడ్డిని సీఎం రేవంత్‌రెడ్డి నిలదీశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఎక్కడైనా తెలంగాణకు అను కూలంగా మాట్లాడినట్లు నిరూపించాలన్నారు. ఎవరి వద్ద వ్యతిరేకంగా మాట్లాడారో వాళ్లే నాకు చెప్పారు. పోలవరం కోసం 5 మండలాలను ఏపీలో కలిపారు. అదేరీతిలో తెలంగాణ కోసం మహారాష్ట్ర నుంచి 15 00 ఎకరాలు సాధించలేరా? మహారాష్ట్ర ను ఒప్పించే వరకు క్యాబినెట్ సమావేశానికి రానని కిషన్‌రెడ్డి, రాజీనామా చేస్తామని 8 మంది భాజపా ఎంపీలు చెప్పలేరా?ఆ పార్టీ ఎంపీలు గట్టిగా అడిగి తే రాష్ట్రానికి నిధులు వస్తాయి కదా! రీజినల్ రింగ్ రోడ్డు ను కూడా కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నారు. కేటీ ఆర్ చెప్పినట్లు కిషన్‌రెడ్డి డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. గాడ్సేనే కాదు.. కిమ్‌ను కూడా బీజే పీ ఆదర్శంగా తీసుకుందని సీఎం రేవంత్ రెడ్డి వ్యం గ్యంగా అన్నారు. బీజేపీకి తెలిసింది ఓట్ చోరీ.. లేకపోతే సీట్ చోరీ అని ఎద్దేవా చేశారు. మధ్యప్రదే శ్‌లో సంఖ్యాబలం లేకపోయినా మడో అభ్యర్థిని నిలబెట్టినప్పుడే బీజేపీ దుర్బుద్ధి బయటపడింద న్నారు. మీనాక్షి నామినేషన్ తిరస్కరణ అప్రజాస్వా మిక చర్య అని అభివర్ణించారు. ఆమె నామినేషన్ తిరస్కరణ అత్యంత బాధాకరమన్నారు. వినాక్షి నటరాజన్‌పై అసలు కేసే లేదని స్పష్టం చేశారు. మహిళా వ్యతిరేకి బీజేపీ అని సీఎం రేవంత్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ వినాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ వ్యవహారంలో రిటర్నింగ్ అధికారి (ఆర్వో) భాజపా కార్యకర్తలా వ్యవహరించారని వి మర్శించారు. ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌ను భాజపా ఆదర్శంగా తీసుకుందని.. ఆ పార్టీ నేతలు ఆయనలా ప్రవర్తిస్తున్నారని వ్యాఖ్యానించా రు. ఉత్తర కొరియాలోనూ ఎన్నికలు జరుగుతాయ ని, ఫలితాలు మాత్రం అధ్యక్షుడు చెప్పిన విధంగా వ స్తాయన్నారు. ఇదిలావుంటే ఢిల్లీలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌తో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. మ ర్యాదపూర్వకంగానే అయనను కలిసినట్లు తెలిసింది.

# సమ్మక్క'సారక్క బ్యారేజ్‌కు మార్గం సుగమం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సమ్మక్క?సారక్క బ్యారేజ్ తెలంగాణ రైతాంగానికి అత్యంత కీలకమైన ప్రాజెక్టు అని ఆయన వివరించారు. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తిపై సానుకూ లంగా స్పందించారని, అంశాన్ని సానుభూతితో పరిశీలిస్తామని హామీ ఇచ్చారని మంత్రి తెలిపారు. ఈ పరిణామం సమ్మక్క'సారక్క ప్రాజెక్టు అనుమతుల పక్రియలో కీలక మలుపుగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర జల సంఘంలోని అంతర్‌రాష్ట్ర వ్యవహారాల డైరెక్టరేట్ మినహా మిగతా అన్ని ప్రధాన డైరెక్టరేట్ల నుంచి ప్రాజెక్టుకు ఇప్పటికే అనుమతులు లభించాయని మంత్రి వెల్లడించారు. ఎనఓసీ లేకపో వడం వల్ల మాత్రమే డీపీఆర్ తుది పరిశీలన నిలిచి పోయిన విషయాన్ని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. ప్రాజెక్టు ముంపు, బ్యాక్‌వాటర్ ప్రభావిత ప్రాంతాలపై ఇరు రాష్ట్రాల ఇంజినీర్లు ఇప్పటికే సంయుక్త సర్వే నిర్వహించారని మంత్రి తెలిపారు. మరింత ఖచ్చితమైన సర్వే కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కోరిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తి సహకారం అందించిందన్నారు. సర్వే ఖర్చుల కోసం రూ.9.883 కోట్లను 2026 ఏప్రిల్‌లో ఛత్తీస్‌గఢ్ జలవనరుల శాఖకు విడుదల చేసినట్లు ఆయన వివరించారు. ప్రస్తుతం బీజాపూర్ జిల్లాలో సర్వే పనులు కొనసాగుతున్నాయని తెలిపా రు. ముంపు లేదా బ్యాక్‌వాటర్ ప్రభావిత భూములు గుర్తించిన పక్షంలో చట్టబద్ధంగా పరిహారం చెల్లిం చేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. అవసరమైతే పరిహార మొత్తాన్ని ముందుగానే డిపాజిట్ చేసేందుకు కూడా తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి తెలియజేసినట్లు ఆయన పేర్కొన్నారు. సమ్మక్క,సారక్క ప్రాజెక్టు మలాలు ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన పీవీ నరసింహారావు కంతనపల్లి సుజల స్రవంతి పథకంలో ఉన్నాయని మంత్రి వివరించారు. గోదావరి నదిపై కంతనపల్లి వద్ద బ్యారేజ్ నిర్మించి ఎస్సారఎస్పీ స్టేజ్?2 ఆయ కట్టును స్థిరీకరించడం లక్ష్యంగా ఈ ప్రాజెక్టు రూపొందించబడిందన్నారు. 2009 ఫిబ్రవరి 10న జారీ చేసిన జీఓ ఎంఎస్ నెం.27 ద్వారా ప్రాజెక్టుకు పరిపాలనా అనుమతి లభించిందని, 2012 మార్చి 2న కేంద్ర జల సంఘం డీపీఆర్ తయారీకి సూత్ర ప్రాయ అనుమతి ఇచ్చిందని గుర్తు చేశారు. తెలం గాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీటిపారుదలరంగ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ప్రాజెక్టును పునఃరూ పకల్పన చేశారని మంత్రి తెలిపారు. సాంకేతిక అధ్య యనాల అనంతరం బ్యారేజ్‌ను ములుగు జిల్లాలోని తుపాకులగూడెం వద్ద నిర్మించడం సాంకేతికంగా, ఆర్థికంగా మరింత ప్రయోజనకరమని తేలిందన్నా రు. ఈ మార్పుతో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ముంపు ప్ర భావం గణనీయంగా తగ్గిందని వివరించారు. సమ్మ క్క, సారక్క బ్యారేజ్ ద్వారా గోదావరి నుంచి 46.96 టీఎంసీల నీటిని మళ్లించి ఎస్సారఎస్పీ స్టేజ్?2 కింద 4.40 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించనున్న ట్లు మంత్రి తెలిపారు. అదనంగా రామప్ప'పాకాల లింక్ కాలువ ద్వారా మరో 30 వేల ఎకరాలకు కొత్తగా సాగునీటి సౌకర్యం కల్పించనున్నట్లు చెప్పా రు. ఈ ప్రాజెక్టు ద్వారా సూర్యాపేట జిల్లాలో 2,34,199 ఎకరాలు, మహబూబాబాద్ జిల్లాలో 96,494 ఎకరాలు, ఖమ్మం జిల్లాలో 85,774 ఎక రాలు, వరంగల్ జిల్లాలో 22,422 ఎకరాలు, జనగా మ జిల్లాలో 1,111 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు ప్రయోజనం కలుగుతుందని ఆయన తెలిపారు. రామప్ప?పాకాల లింక్ కాలువ ద్వారా ములుగు జిల్లాలో 8,000 ఎకరాలు, వరంగల్ నర్సంపేట ప్రాంతంలో 22,000 ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. దే కాకుండా జె. చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకంలోని కొంత ఆయకట్టు స్థిరీకరణకు కూడా ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుం దని మంత్రి తెలిపారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం జి ల్లాల్లోని వందలాది గ్రామాలకు తాగునీటి ప్రయోజ నం చేకూరుతుందని వివరించారు. ప్రాజెక్టు డీపీఆ ర్‌ను 2021 ఆగస్టు 31న కేంద్ర జల సంఘానికి సమర్పించినట్లు మంత్రి తెలిపారు. హైడ్రాలజీ డైరెక్టరేట్, కాస్ట్ ఎస్టిమేట్స్ డైరెక్టరేట్, గిరిజన వ్యవహా రాల మంత్రిత్వ శాఖ, కేంద్ర భూగర్భ జల మండలి సహా పలు ప్రధాన అనుమతులు ఇప్పటికే లభించా యని చెప్పారు. 2024 జూలై నుంచి 2026 జనవరి వరకు కేంద్ర జల సంఘం కోరిన వివరణలన్నింటికీ తెలంగాణ నీటిపారుదల శాఖ సమగ్ర సమాధానా లు సమర్పించిందన్నారు. ఎనఓసీ సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం గత రెండేళ్లుగా నిరంతరంగా కృషి చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. 2024 ఏప్రిల్ 26, ఆగస్టు 12, 2025 జనవరి 24, ఏప్రిల్ 23 తేదీల్లో ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి అధికారిక లేఖలు రాసినట్లు తెలిపారు. 2025 సెప్టెంబర్ 22న రాయ్‌పూర్‌లో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిని స్వయంగా కలిసి ఇదే అంశాన్ని ప్రస్తావించినట్లు గుర్తు చేశారు. అంతే గాకుండా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్ తో, కేంద్ర జల సంఘం చైర్మన్‌తో కూడా ఈ అంశంపై చర్చలు జరిపినట్లు మంత్రి తెలిపారు. 2025 నవంబర్, డిసెంబర్ నెలల్లో కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు ప్రత్యేక విజ్ఞప్తులు పంపి అనుమ తుల పక్రియను వేగవంతం చేయాలని కోరినట్లు వివరించారు. ప్రస్తుతం సర్వే పనులు కొనసాగుతుం డటం, తెలంగాణ ప్రభుత్వం అవసరమైన నిధులు వి డుదల చేయడం, ముంపు ప్రభావితులకు నష్టపరిహా రం చెల్లించేందుకు ముందుకు రావడం, రెండు రాష్ట్రాల మధ్య సానుకూల వాతావరణం నెలకొన డం వల్ల ఎనఓసీ త్వరలోనే లభించే అవకాశాలు మెరుగయ్యాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. త్తీస్‌గఢ్ ప్రభుత్వం ఎనఓసీ జారీ చేసిన వెం టనే కేంద్ర జల సంఘం అంతర్‌రాష్ట్ర వ్యవహారాల డైరెక్టరేట్ డీపీఆర్ తుది పరిశీలన పూర్తి చేస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దీంతో సమ్మక్క?సారక్క బ్యారేజ్ అమలుకు ఉన్న చివరి ప్ర ధాన పరిపాలనా అడ్డంకి కూడా తొలగిపోయే అవ కాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. ల్గతుల ప్ర యోజనాలు, సాగునీటి భద్రత, తాగునీటి అవసరా లు, అంతర్‌రాష్ట్ర సత్సంబంధాలు? ఈ నాలుగు అం శాలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం సమ్మక్క, సారక్క ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తోం దని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

# కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

యాదాద్రి భువనగిరి బ్యూరో, (వార్త వేదిక సూర్య)-జూన్ 12:




యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని సౌభాగ్య రిసార్ట్‌లో భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్– 2026 సమారోప కార్యక్రమం ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బీజేపీ అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ అల్లేటి మహేశ్వర్‌రెడ్డి మరియు మాజీ పార్లమెంట్ సభ్యులు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత నిర్మాణం, కార్యకర్తల పాత్ర, ప్రజాసేవలో పార్టీ బాధ్యతలపై నాయకులు, కార్యకర్తలకు సమగ్ర మార్గనిర్దేశనం చేశారు. దేశ నిర్మాణంలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని, పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ప్రతిపాదించిన అంత్యోదయ సిద్ధాంతాన్ని ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో కార్యకర్తలు కీలకంగా వ్యవహరించాలని సూచించారు. అలాగే ఉమ్మడి నల్గొండ జిల్లాలో భారతీయ జనతా పార్టీ బలంగా ఎదుగుతోందని, రాబోయే ఎన్నికల్లో బీజేపీ 4నుండి 5అసెంబ్లీ స్థానాలను గెలుచుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయని డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నియోజకవర్గాల పునర్విభజన (డిలిమిటేషన్) జరిగితే బీజేపీ మరింత ఎక్కువ స్థానాల్లో విజయం సాధించే అవకాశం ఉందన్నారు. ఈ శిక్షణా మహాభియాన్ ద్వారా పార్టీ సిద్ధాంతాలు, విధానాలు, నాయకత్వ లక్షణాలు, సమాజ సేవా దృక్పథంపై కార్యకర్తలకు అవగాహన కల్పించబడిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ శానంపూడి సైదిరెడ్డి, గోలి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, గంగిడి మనోహర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధోనూరు వీరారెడ్డి, దూదల బిక్షం, పార్టీ జిల్లా, మండల, మోర్చా నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీనాక్షి వ్యవహారంపై సిట్ వేయగలరా?

(మొదటి పేజీ తరువాయి)

గట్టిగా చెప్పారు. అసలు గతంలో పీసీసీ పదవిని పైసలకు అమ్ముకున్నది కాంగ్రెస్ పార్టీనే కదా! ఆ తర్వాత ముఖ్యమంత్రి పదవిని కూడా డబ్బులకే అమ్ముకున్నదని ఆరోపించారు. ఇప్పుడున్న ముఖ్య మంత్రి కూడా డబ్బులు పెట్టి పదవి కొనుక్కున్న వ్యక్తే కదా! రేవంత్ రెడ్డి పేమెంట్ కోటా సీటు అన్న విషయం అందరికీ తెలుసు. ప్రతి నెలా డబ్బుల మట పంపితేనే ఆయన పదవి ఉంటుంది. రేవంత్ రెడ్డి రె గ్యులర్ సీఎం కాదు, రెన్యూవల్ సీఎం అని అందరికీ తెలుసు. కాబట్టి, షబ్బీర్ అలీ చెప్పిన మాటలు ముమ్మాటికీ వాస్తవమన్నారు. ఎయిర్ పోర్టు మెట్రో పూర్తయితే ఇంత ట్రాఫిక్ ఉండదు, కానీ ఆ ప్రాజెక్టు రేవంత్ రెడ్డి ఆపేశాడని ఆరోపించారు. ఉన్న నగరాన్ని గాలికి వదిలేసి ఫ్యూచర్ సిటీ అనడం ఏంటి? సీఎం రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ అని ఊహల్లో బతుకుతున్నాడని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌ను మరింతగా అభివృద్ధి చేస్తే సరిపోతుందన్నారు. రేవంత్ రెడ్డికే ఫ్యూచర్ లేదు ఇంకా ఫ్యూచర్ సిటీ ఎంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ అసమర్ధ పాలనతో రాష్ట్రం 40 ఏండ్లు వెనక్కి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్నటి ఒక్క వర్షానికే నగరం చెరువులను తలపించిందన్నారు. దీనికి రేవంత్ రెడ్డి చేతకాని తనమే కారణమన్నారు. ఎక్కడో ఒకచోటు ఒకటి రెండు చెరువులు బాగు చేసి గొప్పలు చెప్పుకుంటున్నరు. కానీ, బీఆరఎస్ ప్రభుత్వ హయాంలో వందల చెరువులను సుందరీకరించామని గుర్తు చేశారు. ఇకనైనా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. జులైలో కేంద్రం మళ్లీ డీలిమిటేషన్ బిల్లు తెస్తుందని మాకు సమాచారం ఉందన్నారు. దేశం మొత్తం కాకున్నా.. తెలంగాణ, ఏపీలో నియోజకవర్గాల సంఖ్య పెంచాలన్నారు. జమిలి ఎన్నికల విషయంలో ఏం జరుగుతుందో చూడాలి. డీలిమిటేషన్లో దక్షిణాదికి ఉన్న 24 శాతం వాటా తగ్గితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మంచి పనితీరు కనబరిచిన రాష్ట్రాలను శిక్షిస్తామంటే ఎలా? దేశాభివృద్ధికి దోహదపడే రాష్ట్రాలకు అన్యాయం చేస్తే సహించే ప్రసక్తే లేదన్నారు.

## ప్రఖ్యాత కోచ్ జస్పాల్ రాణా కన్నుమూత

**న్యూఢిల్లీ, జూన్12:** దిగ్గజ షూటర్, ప్రఖ్యాత కోచ్ జస్పాల్ రాణా (49) కన్నుమశారు. కొన్ని రోజుల క్రితం తీవ్ర అనారో గ్యానికి గురైన ఆయన.. శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. భారత్ స్టార్ షూటర్ మను బాకర్ ఈయన కోచింగ్‌లోనే రాటుదేలిన సంగతి విదితమే. ఐఎసఎసఎఫ్ వర ల్డ్ కప్‌లో భాగంగా ఇటీవల జర్మనీ నుంచి భారత్‌కు తిరిగివ స్తుండగా రాణా అనారోగ్యానికి గురయ్యారు. విమానం దిగిన వెంటనే ఆయన్ను ఢిల్లీలోని ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడే చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ధృవీకరించింది. 'జర్మనీలో వరల్డ్‌కప్ సందర్భంగా జస్పాల్‌కు ఛాతినొప్పి, అసౌకర్యం కలిగాయి. ఎసిడిటీగా పొరబడి.. తన పనిలో నిమ గ్నమయ్యాడు. అయితే భారత్‌కు వచ్చేటప్పుడు మళ్లీ అసౌకర్యానికి గురయ్యాడు. దాంతో ఆసుపత్రిలో చేరాడు అంటూ జస్పాల్ సోదరుడు సుభాష్ వెల్లడించారు. పారిస్ ఒలింపిక్స్‌లో రెండు కాంస్యాలు గెలిచిన మను బాకర్‌కు రాణా వ్యక్తిగత కోచ్‌గా వ్యవహరించారు. 2006 ఆసియా క్రీడల్లో మదు స్వర్ణాలు గెలిచిన జస్పాల్.. గతంలో జాతీయ జూనియర్ కోచ్‌గా వ్యవహరించారు. అప్పుడే మను బాకర్, సౌరభ్ చౌదరి లాంటి ప్రతిభావంతులైన షూటర్లు వెలుగులోకి వచ్చారు. ఒలింపిక్స్ విజయాల అనంతరం ఆయన గత ఏడాది ఫిబ్రవరిలో జాతీయ కోచ్‌గా నియమితులయ్యారు. 25 విటర్ల పిస్టల్ విభాగంలో హై పర్ఫార్మెన్స్ కోచ్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. జస్పాల్ రాణా మృతిపై ప్రధాని మోదీ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ఆయన మరణం భారత క్రీడా ప్రపంచానికి తీరనిలోటన్నారు. షూటింగ్‌లో ఆయన సా ధించిన విజయాలతో దేశానికి ఎంతో పేరు తీసుకువచ్చారు. యువ అథ్లెట్లను తీర్చిదిద్దడంలో ఆయన చూపిన నిబద్ధత ఎనలేనిది. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబం, ఆత్మీయులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని మోదీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

## 25 నుంచి ఇంటింటి సర్వే

హైదరాబాద్, జూన్12 (వార్త వేదిక సూర్య):

ఈ నెల 25 నుండి జరగబోయే ప్రత్యేక సమగ్ర సవరణ సర్వే కార్యక్రమానికి పూర్తి సహాయ సహకారాలు అందజేసి సర్వే కార్యక్రమం సజావుగా జరిగేవిధంగా అన్ని రాజకీయ పార్టీలను తెలంగాణ ఎన్నికల కమిషనర్ సుదర్శన్‌రెడ్డి కోరారు. శుక్రవారం బిఆర్‌కె భవన్‌లోని సిఇఓ కార్యాలయం లో ఎసఐఆర్ పక్రియపై అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతిని ధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అ ధ్యక్షత వహించిన సిఇఒ మాట్లాడుతూ భారత ఎన్నికల సం ఘం అర్హులైన పౌరులను ఓటర్ల జాబితాలో చేర్చి, అనర్హులను తొలగించి స్వచ్ఛమైన ఓటరు జాబితాను తయారు చేసేందుకే ఎసఐఆర్ కార్యక్రమాన్ని చేపట్టిందని, దీనికి అన్ని రాజకీయ పార్టీల వారు రాష్ట్రంలో సజావుగా నిర్వహించేందుకు తమ స హాయసహకారాలు అందజేయాలని సిఇఓ కోరారు. ఎసఐ ఆర్ పక్రియలో భాగంగా ఈనెల 25 నుండి జులై 24 వరకు ఇంటింటి సర్వే గణన ప్రారంభం కానునందున బిఎలఒలు తమ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను అందిస్తారని, వీటిని పూరించే విషయంలో రాజకీయ పార్టీలు వారి బిఎలఎ ద్వారా సరైన విధంగా ఎన్యుమరేషన్ పక్రియను పూర్తి చేసేందుకు సహకారాలను అందించాలని, ఇందుకు సంబంధించి బిఎలఎలకు తగిన అవగాహన కల్పించాలని, ఎసఐఆర్ పై ప్రజలకు ఎలాంటి అపోహలు, అనుమానాలు కలుగకుండా ప్రజలకు తమవంతు బాధ్యతగా ఎసఐఆర్ ముఖ్య ఉద్దేశంపై అవగాహన కల్పించాలని సూచించారు. సర్వే జరిగే సమయంలో ఎలాంటి శాంతిభద్రతల సమస్య తెలెత్తకుండా సహకరించాలని కోరారు.

## గ్లోబల్ లాజిస్టిక్స్ డెస్టినేషన్‌గా తెలంగాణ

హైదరాబాద్, (వార్తా వేదిక సూర్య)-జూన్ 12:

తెలంగాణ రాష్ట్రాన్ని గ్లోబల్ లాజిస్టిక్స్ డెస్టినేషన్‌గా తీర్చిది ద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం హెచఐసీసీ నోవాటెల్‌లో ఎఫ్‌టీసీసీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్ 2026' సదస్సుకు మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లాజిస్టిక్స్ రంగంలో భవిష్యత్ అవ కాశాలపై సదస్సు చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మా ట్లాడుతూ.. తెలంగాణ రైజింగ్–2047 విజన్‌లో కీలక రంగం గా లాజిస్టిక్స్‌ను ప్రభుత్వం గుర్తించిందన్నారు. లాజిస్టిక్స్ పాల సీ 2.0 ద్వారా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా మెగా మల్టీ మోడ ల్ లాజిస్టిక్ పార్కులు, డ్రై పోర్టుల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు. బాండెడ్ వేర్ హౌజింగ్ లాజిస్టిక్ పార్కుల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని వెల్ల డించారు. ఏఐ సైబర్ సెక్యూరిటీ మెషీన్ లెర్నింగ్ వినియోగా నికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. లాజిస్టిక్స్ రంగానికి అవసరమైన నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను తయారు చేయడంపైనా ప్రత్యేక దృష్టి సారించి నట్లు చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామి కవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పెట్టుబడిదారు లకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని హావి మంత్రి శ్రీధర్ బాబు హావి ఇచ్చారు.

## యధాతథంగా సింగరేణి మెడికల్ బోర్డు

హైదరాబాద్, (వార్తా వేదిక సూర్య)-జూన్ 12:

సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. త్వరలోనే సింగరేణి మెడికల్ బోర్డును యధావిధిగా ప్రారంభించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. మెడికల్ బోర్డును పారదర్శకంగా, వివాదరహి తంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మెడికల్ బోర్డులో అక్రమాలు, మధ్యవర్తిత్వానికి తావులేకుం డా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కొత్త బొగ్గు బ్లాకులను సాధించి మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అర్హులైన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకా లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. శనివా రం మంచిర్యాలలో 335 మంది వారసులకు ఉద్యోగ నియా మక పత్రాలను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. సింగరే ణిలో మారుపేర్ల సమస్య పరిష్కారానికి న్యాయ నిపుణుల సలహాలతో ముందుకు సాగుతున్నామని భట్టి చెప్పారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణిలో మొత్తం 2,657 ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు.

# మాదిగ విద్యార్థులు విద్య, ఉద్యోగాలలో ముందుండాలి

## -బిర్రు మహేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇంచార్జ్



అడ్డగూడూర్ జూన్ 12(వార్త వేదిక సూర్య)

మాదిగ మాదిగ ఉపకులాల విద్యార్థినీ విద్యార్థులు విద్యలో ముందుండాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ. పిలుపునిచ్చినారు యాదాద్రి భువనగిరి జిల్లా లోని అడ్డ గూడూరు మండలం రేపాక డి గ్రామంలో ఎస్సీ వర్గీకరణ ఫలాలను అందుకోవడంలో మాదిగ విద్యార్థిని విద్యార్థులు విద్యలో ముందుండాలని ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షులు సూరారం రాజు మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విద్య ఉద్యోగ ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ జండా గద్దెల నిర్మాణంపై అవగాహన సదస్సు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఆర్పిఎస్ ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ మహేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ మాదిగ మాదిగ ఉపకులాల విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను విద్యలో ముందుండే విధంగా చర్యలు చేపట్టాలని అందుకు అనుగుణంగా ఎంతటి అడ్డంకులు ఎదురైనా సరే అధిగమించి పిల్లలను మాత్రం ఒక్కరోజు కూడా ఇంటికాడ ఉండకుండా బడిబాట పట్టే విధంగా వారి ప్రయత్నాలు కొనసాగాలని లేని ఎడల రాష్ట్రంలో దేశంలో మూడు దశాబ్దాలుగా పైబడి ఎస్సీ జాబితాలోని 59 కులాలకు సామాజిక న్యాయాన్ని సాధించిన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చేసిన కృషి ఫలితం వ్యర్థమవుతుందని ఆయన తెలియజేసినారు అలా వ్యర్థం కాకుండా సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ ఫలాలను మాదిగ మాదిగ ఉపకులాల విద్యార్థిని విద్యార్థులు అందిపుచ్చుకోవాలంటే అది కేవలం ఒక విద్యతోనే సాధ్యమవుతుందని అందుకు అనుగుణంగా విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పట్టుదలతో పిల్లలను సక్రమంగా బడికి పోయే విధంగా చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చినారు జూలై ఏడవ తేదీన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భవించిన 32 వ సంవత్సరాల సందర్భంగా జిల్లాలోని ప్రతి మాదిగ పల్లెలో మాదిగ ఉపకులాల పల్లెలో దిమ్మలు లేని గ్రామాలను గుర్తించి ఎమ్మార్పీఎస్ జండా దిమ్మలను ఏర్పాటు చేసి ఒక పండగ వాతావరణంలో ఎంఆర్పిఎస్ 32 వ ఆవిర్భావ దినోత్సవాల సంబరాలను సంబరాలను చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చినారు కార్యక్రమానంతరం ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ వేయడం జరిగింది ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా చిప్పలపల్లి మధుసూదన్ మాదిగ అధికార ప్రతినిధిగా సూరారపు బాబు కుమార్ మాదిగ ప్రధాన కార్యదర్శిగా మచ్చ గిరి మాదిగ ఉపాధ్యక్షులుగా సూరారం మచ్చగిరి మాదిగ కార్యదర్శిగా చిప్పలపల్లి నవీన్ కుమార్ మాదిగ తదితరులను నూతన గ్రామ కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బాలెంల నరేష్ మాదిగ చిప్పలపల్లి శ్రీనివాస్ పాపయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిప్పలపల్లి సైదులు మాదిగ సూరారం నవీన్ కుమార్ మాదిగ ముక్కెర్ల సైదులు మాదిగ సూరారం జాను మాదిగ గ్యార స్వామి మాదిగ గ్యార బిక్షం మాదిగ సూరారం మత్స్యగిరి మాదిగ తదితరులు విద్యార్థులు కుల పెద్దలు పాల్గొన్నారు






## టీఎన్‌జీఓఎస్ కాలనీలో రూ.28 లక్షల సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

### - కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రారంభం

రాజేంద్రనగర్, జూన్ 12 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టీ . ప్రకాష్ గౌడ్ చొరవతో టీఎన్‌జీఓఎస్ కాలనీలో రూ. 28 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు ధనంజయ్‌తో పాటు టి. ప్రేమ్ గౌడ్, సరికొండ వెంకటేష్, కాశీగారి యాదగిరి, బాస శ్రీనివాస్, బొల్లి గట్టయ్య, కళ్లెం లక్ష్మారెడ్డి, బండారి యాదగిరి, రామకృష్ణారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. కాలనీలో మెరుగైన రహదారి సౌకర్యాల కల్పనకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక కృషి చేస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజలకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు వర్షాకా లంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గనున్నాయని తెలిపారు.

## పాఠశాలల ప్రారంభానికి ముందే పరిశుభ్రత చర్యలు చేపట్టాలి: సీపీఐ నేత ఎస్. మల్లేష్

రాజేంద్రనగర్, జూన్ 12 ( వార్త వేదిక సూర్య ) :



వేసవి సెలవుల అనంతరం సోమవారం నుంచి ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో పాఠశాలల ముందు, చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి పరిశుభ్ర వాతావరణం కల్పించాలని సీపీఐ గండిపేట్ మండల కార్యదర్శి ఎస్. మల్లేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. విద్యార్థులు ఆరోగ్యకరమైన వాతావరణంలో విద్యాభ్యాసం కొనసాగించేందుకు పాఠశాలల పరిసరాలను శుభ్రపరచడంతో పాటు, విద్యార్థులకు శుభ్రమైన తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గండిపేట్ మండల కార్యవర్గ సభ్యుడు ఎం. శంకరయ్య పాల్గొన్నారు.

## అంబర్ నగర్‌లో ఎస్ఐఆర్ కార్యక్రమం

సికింద్రాబాద్, జూన్ 12(వార్త వేదిక సూర్య)




మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు బౌద్ధనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ అధ్వర్యంలో అంబర్ నగర్ బూత్ నెంబర్ 184 బాల్వాడి స్కూల్ పలు ప్రాంతాల్లో ఇంటి ఇంటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఎస్ఐఆర్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నేడు పచ్చ నోటుకు అమ్ముడుపోయి ఓటేస్తే... రేపొద్దున కచ్చరోడ్డుపైనే ప్రయాణం చేయాలి...ఆలోచించి ఓటు వేయూ, అభివృద్ధికి బాట వేయని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, రాజేష్, బ్రహ్మచారి, వినోద్, భాస్కర్, భారత్ తదితరులు పాల్గొన్నారులి

# చేనేత వస్త్రాల కొనుగోలుకు ప్రత్యేక జీవో విడుదల చేయాలి



## - మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు పద్మశాలి సంఘం వినతి

రాజేంద్రనగర్, జూన్ 12 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేస్తున్న తరహాలోనే, చేనేత కార్మికులు నేస్తున్న వస్త్రాలను కూడా టెస్కో ద్వారా పూర్తిగా కొనుగోలు చేసి చేనేత రంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తం మురళి డిమాండ్ చేశారు.

చేనేత కార్మికులు ఆత్మహత్యలు, ఆకలి చావులకు గురికాకుండా వారికి నిరంతరం ఉపాధి కల్పించి ఆర్థికంగా బలోపేతం చేయాలని కోరుతూ తెలంగాణ చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును వివిధ జిల్లాల నుంచి వచ్చిన చేనేత కార్మికులు, పద్మశాలి సంఘం నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టెండర్ విధానాన్ని వెంటనే రద్దు చేసి, చేనేత కార్మికులకు పని కల్పించేలా ప్రత్యేక జీవో విడుదల చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. చేనేత రంగం ఎదుర్కొంటున్న సమస్యలను వివరించిన నాయకులు, ప్రభుత్వ జోక్యంతో లక్షలాది చేనేత కుటుంబాలకు ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. వినతిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి, సెక్రటరీ జనరల్ గడ్డం జగన్నాథం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్రరావు, యువజన విభాగం అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొప్పెరి వెంకట హరిహర కిషన్, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, టిపిపిఎస్ ఉపాధ్యక్షులు వద్నాల నరేందర్, గుర్రం శ్రవణ్, వైద్యం రాజగోపాల్, ఆడెపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ పనులు ప్రారంభం : కార్తీక్ రెడ్డి జోక్యంతో కదలిక

రాజేంద్రనగర్, జూన్ 12 ( వార్త వేదిక సూర్య ) :

స్థానిక కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి వైష్ణవ ఓయాసిస్ సమీపంలోని అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిశీలించినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ సమస్యపై కార్తీక్ రెడ్డి స్పందించి, పనులు నిలిచిపోయిన విషయాన్ని పరిశీలించిన అనంతరం సంబంధిత జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చినట్లు పేర్కొన్నారు. కమిషనర్ స్పందించి వెంటనే పనులను పునఃప్రారంభించేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. కేవలం 800 మీటర్ల మేర ఉన్న డ్రైనేజీ పనులు మూడేళ్లుగా పూర్తికాకపోవడంపై బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నలు లేవనెత్తారు. గతంలో రూ. 2 కోట్లుగా ఉన్న టెండర్ విలువ ప్రస్తుతం రూ. 4 కోట్లకు పెరగడానికి గల కారణాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. అలాగే అక్రమ లేఅవుట్లకు అనుకూలంగా అధికారులు, కొందరు నాయకులు వ్యవహరించారని ఆరోపిస్తూ, ప్రజా సమస్యలను విస్మరించడం వల్ల స్థానికులు గతంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. కార్తీక్ రెడ్డిపై ఇటీవల చేసిన విమర్శలను ఖండించిన బీఆర్ఎస్ నాయకులు, వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగని రవికుమార్, పార్టీ ఉపాధ్యక్షుడు ఎన్. వెంకటేష్, మాజీ వార్డు సభ్యుడు రామ్ రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్‌హెచ్‌జీలు, బ్యాంక్ లింకేజీ లక్ష్యాల సాధనకు కృషి చేయాలి: డీపీఓ యుగంధర్ రెడ్డి

రాజేంద్రనగర్, జూన్ 12 ( వార్త వేదిక సూర్య ) :



మైలార్‌దేవ్‌పల్లి, కాటేదాన్ డివిజన్ల కమ్యూనిటీ ఆర్గనైజర్లు , రిసోర్స్ పర్సన్లు తో డీపీఓ యుగంధర్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో స్వయం సహాయక సంఘాల ఏర్పాటు, వికలాంగులు, ట్రాన్స్‌జెండర్‌ల గ్రూపుల ఏర్పాటు, ఎస్‌హెచ్‌జీ, ఎస్ఎల్ఎఫ్ సమావేశాల నిర్వహణ, పెండింగ్‌లో ఉన్న స్వరోజ్‌గార్ వికాస్ రుణాలు, కొత్త ఎస్వీల గుర్తింపు, బ్యాంక్ లింకేజీ, ఎస్ఈపీ రుణాల పురోగతి తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును మరింత వేగవంతం చేయాలని, అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి రుణాలు, ఇతర ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని డీపీఓ యుగంధర్ రెడ్డి అధికారులకు సూచించారు. మహిళల ఆర్థిక సాధికారతకు స్వయం సహాయక సంఘాల బలోపేతం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో కమ్యూనిటీ ఆర్గనైజర్లు విజేందర్, ఇతర అధికారులు, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా గణేష్ గుప్తా ప్రమాణ స్వీకారం

రాజేంద్రనగర్, జూన్ 12 ( వార్త వేదిక సూర్య ) :



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా గణేష్ గుప్తా ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మహాసభ నాయకులు, సభ్యులు, ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో వేదికపై ఉన్న నాయకులు, సభ్యులు క్రమశిక్షణతో పాల్గొని మహాసభ అభివృద్ధి, జాతి సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ భవిష్యత్తు ప్రగతి, సామాజిక సేవా కార్యక్రమాలపై నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గణేష్ గుప్తా మాట్లాడుతూ, కోశాధికారి బాధ్యతను అత్యంత నిబద్ధత, పారదర్శకత, నిజాయితీతో నిర్వహిస్తానని తెలిపారు. మహాసభ ఆర్థిక వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించి, ప్రతి రూపాయి జాతి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీబీఐ వీరేష్ గుప్తా వీరభద్ర, శంషాబాద్ మాట్లాడుతూ, జాతి అభివృద్ధికి అంకితభావంతో పనిచేసే నాయకులు లభించడం మన అదృష్టం. గణేష్ గుప్తా నాయకత్వంలో మహాసభ మరింత బలోపేతం అవుతుందని విశ్వసిస్తున్నాం అని పేర్కొన్నారు. ఆర్యవైశ్య సంఘ పెద్దలు, సభ్యులు గణేష్ గుప్తాకు అభినందనలు తెలియజేస్తూ, వాసవి మాత ఆశీస్సులతో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శనివారం
జూన్ 13, 2026
సంపుటి : 2 సంచిక : 24
Follow:

# గ్లోబల్ ఐకాన్ 2026 అవార్డు అందుకున్న కర్క నాగరాజు




**కూకట్ పల్లి, జూన్ 12 (వార్త వేదిక సూర్య) :**
కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ కు చెందిన కూకట్ పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి, పీజేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కర్కనాగరాజు కు జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్లోబల్ ఐకాన్ అవార్డు 2026 అందుకున్నారు. గోవా రాజధాని పంజిం కన్వెన్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమం లో కర్కనాగరాజు కు అవార్డును, ప్రశంసా పత్రాన్ని గోవా రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ మంత్రి సుభాష్ పాల్ దేశాయ్, శ్రీలంక మిస్ ఎర్త్ వియానా పీటర్స్ చేతుల మీదుగా అందుకున్నారు. సోషల్ సర్వీస్, ట్రేడ్ యూనియన్ లీడర్షిప్ కేటగిరీ లో ఎంపికయ్యారు. అనంతరం అవార్డు గ్రహీత కర్కనాగరాజు మీడియా ప్రతినిధిలతో మాట్లాడుతూ తనకు జాతీయ స్థాయిలో అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ తను చేసిన సామజిక సేవలు, ట్రేడ్ యూనియన్ ద్వారా కార్మికులకు చేస్తున్న సేవలను గుర్తించి అనేలిప్ గ్రూప్ సంస్థ వారు నన్ను అవార్డుకు ఎంపికచేసినందుకు వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ అవార్డు తో నా పై మరింత భాద్యత పెరిగిందన్నారు. ఈ రోజు నాకు చాలా గర్వంగా భావోద్వేగంగా ఉంది. గ్లోబల్ ఐకాన్ అవార్డు 2026 అందుకోవడం కేవలం వ్యక్తిగత విజయం మాత్రమే కాదు, నా ప్రయాణంలో నాకు మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరి సమిష్టి కృషికి గుర్తింపు. అవార్డ్ అందుకోవడం నాకు చాలా గౌరవంగా ఉంది. ఈ క్షణం నా జీవితంలో అత్యంత చిరస్మరణీయమైన మైలురాళ్లలో ఒకటిగా నిలిచిపోతుంది. సామాజిక సేవ, ట్రేడ్ యూనియన్ నాయకత్వం కోసం ఈ అవార్డు కార్మికుల సంక్షేమం, సమాజ అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా పనిచేయాలనే నా నిబద్ధతను బలపరుస్తుంది.

నాయకత్వం అనేది పదవి గురించి కాదు, బాధ్యత, అంకితభావం, సేవ గురించి అని నేను గట్టిగా నమ్ముతున్నాను. ప్రతి సవాలులో నాకు తోడుగా నిలిచిన కార్మికులు, మద్దతుదారులు, నా కుటుంబ సభ్యులందరికీ నేను ఈ గౌరవాన్ని అంకితం చేస్తున్నాను. వారి ప్రోత్సాహం, నమ్మకం నా గొప్ప బలం.

నా ప్రయత్నాలను గుర్తించినందుకు గ్లోబల్ ఐకాన్ అవార్డు నిర్వాహకులు అయిన అనేలిప్ గ్రూప్ వారికి కూడా నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ గుర్తింపు నన్ను మరింత అభిరుచి, సమగ్రతతో పనిచేయడం కొనసాగించడానికి ప్రేరేపిస్తుంది అని వారు పేర్కొన్నారు.






## వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలి

**బీఎల్ఏ ల అవగాహన, శిక్షణ సదస్సులో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్**

**కుత్బుల్లాపూర్, జూన్ 12 (వార్త వేదిక సూర్య) :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని కొంపల్లి ఎస్ఎన్ఆర్ గార్డెన్ లో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బిఎల్ఏ అవగాహన, శిక్షణ సదస్సుకు స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ఈ బిఎల్ఎ శిక్షణ కార్యక్రమ ఇంచార్జ్ ఎం.ఎ ఫహీమ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ పార్టీ బలోపేతనికి, ఎన్నికల ప్రక్రియ సమర్థ నిర్వహణలో బూత్ స్థాయి ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నాను. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చాను. ప్రతి బూత్ స్థాయి లో ఉన్నటువంటి ఏజెంట్లు సర్ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని నకిలీ ఓటర్ల తొలగించే విధంగా అధికారులతో సమన్వయం చేసుకుంటూ బూత్ లెవెల్ ఆఫీసర్ తో కలిసి క్షేత్ర స్థాయి లో పనిచేయాలని పిలుపునిచ్చారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లి వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ శిక్షణ సదస్సులో స్థానిక ఇన్చార్జ్ హనుమంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కోఆర్డినేటర్ మిథున్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు భూపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కిషోర్ రెడ్డి, మైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, స్థానిక డివిజన్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.



## ఓటు హక్కు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

**బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేష్ గౌడ్**

**సికింద్రాబాద్, జూన్ 12(వార్త వేదిక సూర్య)**
మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్ గోకుల్ నగర్ పలు ప్రాంతాల్లో బిఆర్ఎస్ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ పర్యటించి ఇంటి ఇంటికి తిరుగుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఓటు హక్కును తొలగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ఆమెతో పాటు స్థానిక నేతలు ఉన్నారు.

## సెంట్రింగ్ అసోసియేషన్ తాపీ మేస్త్రీలను అవమానపరిచే విధంగా వాక్యాలు చేయడం సరికాదు




**తాపీ మేస్త్రిని హఠావ్...సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ కు బచావో అన్న నినాదాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి**

**తాపీ మేస్త్రీలకు సెంట్రింగ్ మేస్త్రీలు బహిరంగ క్షమాపణ చెప్పాలి**

**క్షమాపణ చెప్పేంతవరకు భవన నిర్మాణ పనులకు వెళ్లే ప్రసక్తే లేదు**

**ర్యాలీ, నిరసన తెలిపిన భవన నిర్మాణ కార్మికులు**

**కూకట్ పల్లి, జూన్ 12 (వార్త వేదిక సూర్య) :**
మే 16న సెంట్రింగ్ కాంట్రాక్ట్ కార్మికులు పనులు బందు పెట్టి తాపీ మేస్త్రిని హఠావ్ కాంట్రాక్టర్స్ కు బచావో అన్న నినాదాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని లేనియెడల భవన నిర్మాణ పనులను బంద్ చేసి వాళ్లు క్షమాపణ చెప్పేంతవరకు భవన నిర్మాణ పనులకు వెళ్ళమని భవన నిర్మాణ కార్మికులు తేల్చి చెప్పేశారు. శుక్రవారం మేస్త్రి సంఘాల రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కమల ఐలయ్య ఆదేశాల మేరకు అస్బెస్ట్ అస్ కాలనీ సంఘం అధ్యక్షుడు పి బాలాజీ, ఆల్విన్ కాలనీ సంఘం అధ్యక్షుడు అంకమ్మరాజు, జగద్గిరిగుట్ట సంఘం అధ్యక్షుడు మహేందర్ రెడ్డి లతోపాటు భవన నిర్మాణ కార్మికుల సంఘాల ఆధ్వర్యంలో గుబురు గుట్ట నుండి జగద్గిరిగుట్ట బస్టాండ్ వరకి కాలినడకన ర్యాలీని నిర్వహించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సెంట్రింగ్ కాంట్రాక్ట్ కార్మికులు వాళ్ల రేట్లు పెంచడం గురించి ఆలోచించకుండా తాపీ మేస్త్రీలను తోటి కార్మికులు అని ఆలోచించకుండా అవహేళనగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. తాపీ మేస్త్రీలు మా ఆత్మగౌరవం దెబ్బతిన్నదని అందుకే మేము పనులు బందు పెడుతున్నామని తెలిపారు. సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ మమ్మల్ని ఎక్కడైతే అవహేళనగా మాట్లాడారో అక్కడే క్షమాపణ చెప్పకపోతే ఎన్ని రోజులైనా సరే పనుల్లోకి వెళ్లకుండా ఉంటామని వారిని హెచ్చరించారు. కార్మికులారా ఏకం కావాలి అనే ఒక నినాదం మర్చిపోయి కార్మికులను కొందరు శక్తులు విడదీయాలని చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అస్బెస్ట్ అస్ కాలనీ భవన నిర్మాణ కార్మిక సంఘం అడ్వైజర్ బుల్లెట్ రాజు, కార్యదర్శి శ్రీనివాస్, నరసింహ, మునీశ్వర్, రాంబాబు, శివకుమార్, ఇబ్రాయిల్, ఎండి యూసుఫ్, మాధవరావు, గుంటూరు శ్రీనివాస్, శేఖర్, టి కృష్ణ తదితరులు పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బూత్ స్థాయి నుంచే బీజేపీ బలోపేతం

**జాతీయ నాయకత్వం**

**- నితిన్ నబీన్, తరుణ్ చుగ్ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్**

**- పాల్గొన్న ఢిల్లీ, హర్యానా ముఖ్యమంత్రులు మరియు పలు రాష్ట్రాల సీనియర్ నేతలు**

**- తీర్మానాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్తాం: రాష్ట్ర నాయకుడు సోల్కర్ రెడ్డి**

**రాజేంద్రనగర్, జూన్ 12 ( వార్త వేదిక సూర్య ) :**




దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సంస్థాగత విస్తరణ, బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడంపై జాతీయ నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా శుక్రవారం పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్, జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ తరుణ్ చుగ్ సంయుక్త ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సీనియర్ నాయకులతో అత్యున్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వర్చువల్ సమావేశంలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, హర్యానా ముఖ్యమంత్రితో పాటు దేశవ్యాప్తంగా ఉన్న కీలక నేతలు పాల్గొన్నారు.
దేశవ్యాప్తంగా బూత్ స్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేయడం, సంస్థాగత అభివృద్ధిని వేగవంతం చేయడంపై చర్చించారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తల మధ్య నిరంతర సమన్వయాన్ని పెంపొందిస్తూ, ప్రజలకు మరింత చేరువయ్యేలా కార్యాచరణ రూపొందించడం. వివిధ రాష్ట్రాల్లో పార్టీ విస్తరణ, ప్రజా సమస్యలపై బీజేపీ పోషించాల్సిన పాత్ర మరియు రాబోయే రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలపై జాతీయ నాయకత్వం దిశానిర్దేశం చేసింది. వివిధ రాష్ట్రాల్లో పార్టీ విస్తరణ, ప్రజా సమస్యలపై బీజేపీ పోషించాల్సిన పాత్ర మరియు రాబోయే రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలపై జాతీయ నాయకత్వం దిశానిర్దేశం చేసింది. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో తెలంగాణ రాష్ట్రం నుండి బీజేపీ సీనియర్ నాయకులు సోల్కర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతీయ నాయకత్వం సూచించిన మార్గదర్శకాలను, ఈ సమావేశంలో చర్చించిన అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసేందుకు శ్రేణులన్నీ కట్టుబడి ఉన్నాయని తెలిపారు. దేశవ్యాప్తంగా పార్టీని తిరుగులేని శక్తుగా మార్చే సంకల్పంతో నాయకులంతా తమ అభిప్రాయాలను పంచుకున్నారని, ఈ సమావేశం అత్యంత ఫలప్రదంగా సాగిందని ఆయన పేర్కొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యం - బీజేపీ

**- ఎన్నికల సంఘం సమన్వయ సమావేశంలో బొక్కా బాల్ రెడ్డి**




**రాజేంద్రనగర్, జూన్ 12 ( వార్త వేదిక సూర్య ) :**
రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో పార దర్శకమైన, నిష్పక్షపాతమైన ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమన్వయ సమావేశంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తరపున ప్రముఖ నాయకుడు బొక్కా బాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో తప్పుడు ఓట్ల తొలగింపు, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం, అలాగే అత్తాపూర్, మైలార్‌దేవ్‌పల్లి, శివరాంపల్లి, ఉప్పరపల్లి, హైదర్గూడా ప్రాంతాల పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన కనీస వసతుల కల్పనపై అధికారులతో చర్చించారు. ఓటర్లకు మెరుగైన సౌకర్యాలు అందించడంతో పాటు ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని బీజేపీ తరపున డిమాండ్ చేసినట్లు తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగంగా ప్రతి ఓటు విలువైనదని పేర్కొంటూ, రాజేంద్రనగర్ ప్రజల ఓటు హక్కుల రక్షణ కోసం భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని బొక్కా బాల్ రెడ్డి అన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించడమే తమ లక్ష్యం మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

**సికింద్రాబాద్, జూన్ 12 (వార్త వేదిక సూర్య)**
ప్రజల సమస్యలను పరిష్కరించడమే నా లక్ష్యమని మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ అన్నారు. గత మూడు రోజులుగా అంబేద్కర్ నగర్ లోని మురుగునీరు పొంగుతున్న నేపథ్యంలో అక్కడ ఉన్న బస్తి వాసులు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే ఈ విషయం తెలుసుకున్న మాజీ కార్పొరేటర్ శుక్రవారం జలమండలి అధికారులతో కలిసి పర్యటించి సమస్యలను పరిష్కరించారు. అనంతరం అక్కడ ఉన్న బస్తి వాసులు మాజీ కార్పొరేటర్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్, చిన్న వీరయ్య, నగేష్, బాలు, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## హామీ నిలబెట్టుకున్న ఎమ్మెల్యే

**నర్సాబాయి కుంట అభివృద్ధి పనుల్లో వేగం**

**-నర్సాబాయి కుంట రిటర్నింగ్ వాల్ నిర్మాణం త్వరలోనే పూర్తి చేస్తాం: ఈఈ వెంకటశేషయ్య**

**- నర్సాబాయి కుంట సుందరీకరణకు సర్వే.. 70 మీటర్ల మేర భారీ రిటర్నింగ్ వాల్!**

**రాజేంద్రనగర్, జూన్ 12 ( వార్త వేదిక సూర్య ) :**



మార్కండేయనగర్ శ్రీవీరాంజనేయస్వామి దేవాలయం వెనుక వైపు ఉన్న నర్సాబాయి కుంటకు రిటర్నింగ్ వాల్ నిర్మాణ అభివృద్ధి పనులను సాధ్యమైనంత త్వరలోనే పూర్తి చేయడానికి కావల్సిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు అత్తాపూర్ జిహెచ్ఎంసి సర్కిల్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ వెంకటశేషయ్య తెలిపారు. నిత్యం భక్తులకు ప్రమాదాలను పంచడంతో పాటు అపరిశుభ్రతకు కారణమవుతున్న ఈ ప్రాంతాన్ని శుక్రవారం ఆయన అధికారుల బృందంతో కలిసి క్షేత్రస్థాయిలో సర్వే చేశారు. ఇటీవల మార్కండేయనగర్ వెల్ఫేర్ అసోసియేషన్, ఉమ్మడి దేవాలయ కమిటీలతో పాటు స్థానిక సత్యసాయి పొదుపు సంఘం ప్రతినిధుల బృందం ఎమ్మెల్యే టి. ప్రకాష్‌గౌడ్ సిఫారసుతో ముఖ్యమంత్రి కార్యాలయంతో పాటు రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్, ఇతర అధికారులకు కుంటను పార్కుగా అభివృద్ధి చేయాలని, దేవాలయం వద్ద ప్రమాదకరంగా ఉన్న ప్రాంతంలో రిటర్నింగ్ వాల్ నిర్మించాలని వినతిపత్రాలు సమర్పించారు. దాంతో పాటు స్థానిక ఎమ్మెల్యే ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నర్సాబాయి కుంటను అభివృద్ధి చేయాలన్న ప్రతిపాదనను అధికారుల బృందంతో ఆయన స్వయంగా పరిశీలించారు.
కాగా, ఎమ్మెల్యే పర్యటన అనంతరం కనీసం సర్వే చేయడానికి కూడా శాఖల మధ్య కొరవడిన సమన్వయ లోపాలను గ్రహించిన ప్రకాష్ గౌడ్.. మరోమారు అధికారులకు వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఈఈ వెంకటశేషయ్య, ఏఈ వేణుగోపాల్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్ రెడ్డితో కలిసి శ్రీవీరాంజనేయ స్వామి దేవాలయం వెనుక భాగంలో నర్సాబాయి కుంటను పరిశీలించి, ప్రమాదకరంగా ఉన్న ప్రాంతంలో రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి కొలతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఈఈ వెంకటశేషయ్య మాట్లాడుతూ.. జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, జోన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ నారేందర్‌గౌడ్ ఆదేశాలతో త్వరలోనే నర్సాబాయి కుంటను సుందరమైన పార్కుగా అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. సుమారు 70 మీటర్ల మేర వీరాంజనేయ దేవాలయం వెనుకభాగంలో భారీ ఎత్తులో సమస్య శాశ్వత పరిష్కార దిశగా రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి పొదుపు సంఘం అధ్యక్షుడు పగిడిమర్రి సూర్యనారాయణ, శ్రీవీరాంజనేయ స్వామి దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గద్దె యాదగిరి, ప్రతినిధులు కోట పవన్, రావుల నవీన్, గంజి విజయ్ పాల్గొన్నారు.




# మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఉచిత వైద్య శిబిరం

**- పోలీసుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి: ఏసీపీ సుధాకర్**

**- ఎరా హాస్పిటల్ సౌజన్యంతో సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు**

రాజేంద్రనగర్, జూన్ 12 ( వార్త వేదిక సూర్య ) :
అహర్నిశలు ప్రజా రక్షణలో గడుపుతూ, తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న పోలీస్ సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని చంద్రాయణగుట్ట ఏసీపీ సుధాకర్ పేర్కొన్నారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో 'ఎరా హాస్పిటల్' సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం పోలీస్ సిబ్బందికి ఉచిత ఆరోగ్య అవగాహన, వైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మైలార్‌దేవ్‌పల్లి ఎస్‌హెచ్‌ఓ సత్యనారాయణ, డీఐ మక్బూద్ అలీలు పర్యవేక్షకులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఏసీపీ సుధాకర్ మాట్లాడుతూ.. సుదీర్ఘ పనిగంటలు, సరైన సమయానికి ఆహారం తీసుకోకపోవడం, నిరంతర మానసిక ఒత్తిడి వల్ల పోలీస్ సిబ్బంది పలు ఆరోగ్య సమస్యల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణ ఎంత ముఖ్యమో, శారీరక, మానసిక ఫిట్‌నెస్ కూడా అంతకంటే ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక అవగాహన

ఈ శిబిరంలో ఎరా హాస్పిటల్ వైద్య నిపుణులు పాల్గొని.. సుదీర్ఘ సమయం నిలబడటం వల్ల వచ్చే నడుము నొప్పి, కాళ్ల నొప్పులు, అధిక రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్), కొలెస్ట్రాల్ మరియు ఆందోళన వంటి సమస్యల పట్ల సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం హాస్పిటల్ డైటీషియన్ మాట్లాడుతూ.. పోలీసులు తమ బిజీ లైఫ్‌లో ఎలాంటి పోషకాహారం తీసుకోవాలో, వృత్తిపరమైన





జీవితానికి-వ్యక్తిగత జీవితానికి మధ్య సమ తుల్యతను ఎలా సాధించాలో వివరించారు.

ఈ శిబిరంలో మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ సిబ్బందితో పాటు రాజేంద్రనగర్ జోనల్ ఫోర్స్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు ఉచిత పరీక్షలు నిర్వహించి, వైద్యుల సలహాల మేరకు మందులను పంపిణీ చేశారు.



## న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయం

**కూకట్ పల్లి బిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు తూము నిఖిల్ కుమార్**

కూకట్ పల్లి, జూన్ 12 (వార్త వేదిక సూర్య) :
దివ్యాంగులకు న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని కూకట్ పల్లి బిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు తూము నిఖిల్ కుమార్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ చైతన్య బస్తీలో నివాసం ఉంటున్న మోతె ఎల్లమ్మ పక్షవాతం వచ్చి నడవలేని స్థితిలో ఉన్న విషయం తెలుసుకున్న న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ వారు ఆమెకు వీల్ చైర్ ను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి బిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు తూము నిఖిల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిఖిల్ కుమార్ మాట్లాడుతూ న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ ప్రతినిధులు ఇలాంటి సేవ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో వారు చేపట్టే కార్యక్రమాలకు అండగా ఉంటామని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తుకారాం, న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ అధ్యక్షుడు వెంకట్ స్వామి, ప్రధాన కార్యదర్శి చిరంజీవి, అనంత్ గౌడ్, రాంచందర్ సింగ్ తదితరులు

## జనపనార సాగు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్లగొండ బ్యూరో, జూన్ 12 (వార్తా వేదిక సూర్య )




నకిరేకల్ పట్టణంలోని వినాయక బంకెట్ హాల్‌లో నిర్వహించిన జనపనార పంట సాగుపై అవగాహన కార్యక్రమం, విత్తనాల పంపిణీ కార్యక్రమం లో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు లాభసాటి పంటల వైపు దృష్టి సారిస్తూ ప్రోత్సాహం అందిస్తోందన్నారు. అన్యధా ఫ్రూట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ జనపనార విత్తనాలను అందజేయడమే కాకుండా రైతులు పండించిన పంటను కొనుగోలు చేస్తుందని తెలిపారు. రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల భూమి సారవంతం తగ్గుతోందని, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. పంట మార్పిడి ద్వారా రైతులకు అధిక లాభాలు వస్తాయని, ప్రతి భూమి స్వభావానికి అనుగుణంగా సరైన పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.

## ఘనంగా దేవరకొండ మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ పొట్ట మురళి జన్మదిన వేడుకలు

**-పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేవరకొండ మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ విరమోని అంజి గౌడ్**

దేవరకొండ జూన్ 12 (వార్తా వేదిక సూర్య ):-



దేవరకొండ పట్టణంలో దేవరకొండ మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ పొట్ట మురళి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేవరకొండ మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ విరమోని అంజి గౌడ్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, కౌన్సిలర్లు పొట్ట మధు,పులిజాల జానీ, రమావత్ రమేష్, అందుగుల సైదులు,అంబటి లోకేష్, చాట్ల ప్రశాంత్,ఎర్ర రాజు, లక్ష్మణ్ నాయక్,తదితరులు పాల్గొన్నారు

# మురుగుకూపంగా మార్కండేయ నగర్ : పట్టించుకోని అధికారులు!






**- కాటేదాన్ అంగన్‌వాడీ సెంటర్ లైన్‌లో పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు**

**- కార్యాలయం చుట్టూ తిరిగినా దక్కని స్పందన.. రెండు గంటలు వేచి చూసి వెనుదిరిగిన బాధితులు**

**- వర్షాకాలం వేళ అంటువ్యాధుల భయం.. ఉన్నతాధికారులు స్పందించాలని డిమాండ్**

రాజేంద్రనగర్, జూన్ 12 ( వార్త వేదిక సూర్య ) :
కాటేదాన్ డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ అంగన్వాడి సెంటర్ లైన్‌లో నివాసముంటున్న ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. గత కొంతకాలంగా ఇక్కడి డ్రైనేజీలు పొంగిపొర్లుతూ రోడ్లపైకి మురుగునీరు చేరుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యపై పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆరోపిస్తున్నారు. డ్రైనేజీ సమస్య తీవ్ర రూపం దాల్చడంతో, శనివారం స్థానికులంతా కలిసి దుర్గా నగర్‌లోని సంబంధిత మున్సిపల్ కార్యాలయానికి వెళ్లారు. అయితే, అక్కడ ప్రజలకు తీవ్ర నిరాశే ఎదురైంది. విధుల్లో ఉండాల్సిన అధికారులు సీట్లలో లేకపోవడంతో, సమస్య చెప్పుకోవడానికి వచ్చిన బాధితులు కార్యాలయం బయట రెండు గంటలకు పైగా పడిగాపులు కాశారు. ఎంతసేపటికీ అధికారులు రాకపోవడంతో తీవ్ర అసహనంతో, నిరాశతో ప్రజలు వెనుదిరిగారు. ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత ఉన్న అధికారులు ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని స్థానికులు విమర్శించారు. సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరారు.

# సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



నల్లగొండ బ్యూరో, జూన్ 12 (వార్తా వేదిక సూర్య )
నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి సి.ఎం.ఆర్.ఎఫ్ ద్వారా మంజూరైన రూ.45,25,150 విలువైన 138 చెక్కులను ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద కుటుంబాలు అనారోగ్యంతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు పెట్టుకున్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా ముగిసిందని, రామన్నపేట మండలంలో మరో మూడు రోజుల్లో పూర్తవుతుందని చెప్పారు. ఈ ఏడాది రైతులు రికార్డు స్థాయిలో పంట పండించారని, గతంలో ఎన్నడూ లేని విధంగా దిగుబడులు వచ్చాయని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు అయిన మూడు రోజుల్లోపు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే అని అన్నారు. కాళేశ్వరం లేకుండానే ఇన్ని పంటలు పండాయంటే, గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారానే పంటల దిగుబడి పెరిగిందనేది అబద్ధమని రుజువైందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సి.ఎం రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. మరింత మంది పేద ప్రజలకు త్వరలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి వారి సొంతింటి కలను నెరవేర్చుతామని హామీ ఇచ్చారు.సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందుకున్న ప్రతి లబ్ధిదారులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.



## కొండమల్లేపల్లి పట్టణంలోని పదో వార్డు పరిశుభ్రం చేసిన స్థానిక సర్పంచ్ పసునూరు యుగంధర్ రెడ్డి

దేవరకొండ జూన్ 12 (వార్త వేదిక సూర్య ):-



కొండమల్లేపల్లి పట్టణంలో 10 వార్డులో గంటలో మారిన దృశ్యం - సర్పంచ్, వార్డు సభ్యుడికి స్థానికుల కృతజ్ఞతలు ప్రజాప్రతినిధుల చొరవతో గంటలోనే అద్భుతాలు సృష్టించవచ్చని నిరూపించారు కొండమల్లేపల్లి సర్పంచ్ యుగేందర్ రెడ్డి, 10వ వార్డు సభ్యుడు బిజిలి లింగం సర్పంచి దృష్టికి తీసుకెళ్లిన మరుక్షణమే స్పందించి మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో రైస్ మిల్లు వెనక భాగాన ఏళ్లుగా చెత్తాచెదారంతో నిండిన స్థలం గంట వ్యవధిలోనే శుభ్రంగా మారిపోవడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉదయం 10 గంటల వరకు 10వ వార్డు పరిధిలోని ఈ ప్రాంతమంతా భయానకంగా ఉండేది. రైస్ మిల్లు వెనక ఖాళీ స్థలంలో చెత్త కుప్పలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, నిలిచిన మురుగునీటితో దుర్వాసన గుప్పుమనేది. పందులు సంచరిస్తూ, దోమలు స్వైర విహారం చేస్తుండేవి. పక్కనే ఉన్న ఇళ్లలోకి, షాపుల్లోకి దుర్వాసన వస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడేవారు.

**గంట తర్వాత వాతావరణం**

సర్పంచ్ యుగేందర్ రెడ్డి, 10వ వార్డు సభ్యుడు బిజిలి లింగం ఆదేశాలతో జేసీబీలు, ట్రాక్టర్లు రంగంలోకి దిగాయి. ఉదయం 11 గంటల కల్లా చెత్త మొత్తం తొలగించి, మురుగునీటిని పారించి, స్థలాన్ని చదును చేశారు. ఇప్పుడు అదే స్థలంలో స్వచ్ఛమైన గాలి పీల్చుకోవచ్చు. దేవరకొండ రోడ్డు కొత్త శోభ సంతరించుకుంది. పబ్లిక్, వాహనదారులు హాయిగా తిరుగుతున్నారు.

స్థానికుల స్పందన గంట క్రితం ఇక్కడ నిలబడాలంటేనే ముక్కు మూసుకునేవాళ్లం. ఇప్పుడు అదే స్థలం చూడముచ్చటగా ఉంది. మా 10వ వార్డుకు ఇది కొత్త ఊపిరి. సర్పంచ్ యుగేందర్ రెడ్డి గారికి, మా వార్డు మెంబర్ బిజిలి లింగం గారికి మా కృతజ్ఞతలు" అని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు ప్రజాప్రతినిధుల మాటల్లో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు శుభ్రంగా ఉండాలి. 10వ వార్డు ప్రజల సమస్య మా దృష్టికి వచ్చిన వెంటనే పనులు మొదలుపెట్టాం. ఇది మా బాధ్యత" అని సర్పంచ్ యుగేందర్ రెడ్డి, వార్డు సభ్యుడు బిజిలి లింగం తెలిపారు.

1 గంట క్రితం10వ వార్డులో దేవరకొండ రోడ్డు రైస్ మిల్లు వెనక చెత్తాచెదారంతో, నిలిచిన మురుగునీటితో దుర్భరంగా ఉన్న ఖాళీ స్థలం 2. గంట తర్వాత సర్పంచ్ యుగేందర్ రెడ్డి, 10వ వార్డు సభ్యుడు బిజిలి లింగం చొరవతో శుభ్రం చేసి చదును చేసిన అనంతరం అదే స్థలం. గంటలోనే ప్రాంత రూపురేఖలు మార్చేసిన పాలకులకు ప్రజలు ప్రజా ప్రతినిధులు తలుచుకుంటే అభివృద్ధి చేయవచ్చునని ప్రజలు అంటున్నారు

## జర్నలిస్ట్ పాలకూరి శేఖర్‌కు సీపీఎం నాయకుల నివాళి

నల్లగొండ బ్యూరో, జూన్ 12 (వార్తా వేదిక సూర్య )



సీనియర్ జర్నలిస్ట్ పాలకూరి శేఖర్ పార్థివ దేహం పై పూలమాలలు వేసి సీపీఎం జిల్లా, పట్టణ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ..శేఖర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, జర్నలిజం రంగానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. పలువురు ప్రజా సంఘాల నాయకులు, పాత్రికేయులు, అభిమానులు అంతిమయాత్రలో పాల్గొని తమ నివాళులు అర్పించారు. పాలకూరి శేఖర్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం ప్రసాదించాలని కోరుకుంటూ సీపీఎం నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం,జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల నర్సిరెడ్డి, నల్లగొండ పట్టణ,మండల కార్యదర్శులు దండెంపల్లి సత్తయ్య, నలపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు బొల్లు రవీందర్, పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శనివారం
జూన్ 13, 2026
సంపుటి : 2 సంచిక : 24
Follow:

# హత్య కేసును ఛేదించిన జిల్లా పోలీస్




## -ఇద్దరు నిందితుల అరెస్ట్




**నల్గొండ టౌన్ జూన్ 12 వార్త వేదిక సూర్య**

నల్లగొండ జిల్లా తిప్పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని కేశరాజుపల్లి శివారులో నిర్మాణంలో వున్న వెంచర్ లో జరిగిన బోథ్ సాయి కుమార్ 27 సం,,లు హత్య కేసులో జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సుమారు 6 గ్రాములు బంగారు ఆభరణాలు, రెండు సెల్ ఫోన్లు చేసుకున్నారు

నిందితుల వివరాలు

1).ఫూర్ఖాన్ ఏ మహేష్,తండ్రి సిధా, వయస్సు 37 సం,,లు, వృత్తి చీరాల వ్యాపారం, నివాసం బదౌత్ గ్రామమ ఢ మండలం, బగపత్ జిల్లా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం, ప్రస్తుతం నటరాజ్ టాకీస్ దగ్గర, మేతర్ కాలనీ, నల్లగొండ టౌన్.

2) ఆరిఫ్, తండ్రి పేరు ఇక్బాల్, వయస్సు 26 సంవత్సరాలు, వృత్తి: చీరల అమ్మకం వ్యాపారం (వీధి వ్యాపారి), నివాసం: బరౌత్ గ్రామం మరియు మండలం, బాఘ్‌పత్ జిల్లా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం. ప్రస్తుతం చిరునామా: నటరాజ్ టాకీస్ రోడ్, బొట్టుగూడె, మేథర్ కాలనీ, నల్గొండ టౌన్

కేసు వివరాలు ప్రకారం మృతుడు బోథ్ సాయి కుమార్ నల్లగొండ పట్టణ పరిధిలోని గొల్లగూడెం నివాసి.ఇతను గ్రామ దేవతల పండుగలు, ముఖ్యంగా ఎల్లమ్మ పండుగల సందర్భంగా ఆడవేషం ధరించి కొలుపులు చెప్పే వాడు.నిందితుడు ఫూర్ఖాన్ఏ మహేష్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందినవాడు. జీవనోపాధి కోసం నల్లగొండకు వచ్చి చీరెల వ్యాపారం చేస్తూ ఉండేవాడు. ఈ క్రమంలో సాయి కుమార్‌తో పరిచయం ఏర్పడి, ఇద్దరూ అప్పుడప్పుడు కలిసి మద్యం సేవించేవారు.తన చీరల వ్యాపార అవసరాల నిమిత్తం నిందితుడు సాయి కుమార్‌ను రూ.30,000/- అప్పుగా ఇవ్వమని పలుమార్లు అడిగినప్పటికీ, అతను డబ్బులు తనవద్ద లేవు అని తిరస్కరించడంతో నిందితుడు అతనిపై కోపం పెంచుకున్నాడు.

ఈ క్రమంలో సాయి కుమార్ వద్ద ఉన్న బంగారు, వెండి ఆభరణాలను దోచుకోవాలనే ఉద్దేశంతో అతన్ని హత్య చేయాలని నిందితుడు ముందుగానే పథకం రచించాడు.పథకం ప్రకారం తేది 08-06-2026 రోజున ఫూర్ఖాన్ తన సహచరుడు ఆరిఫ్‌తో కలిసి సాయి కుమార్‌ను మద్యం పార్టీ పేరుతో మిర్యాలగూడ రోడ్డులోని కేశరాజుపల్లి శివారులో ఉన్న నిర్మాణంలో ఉన్న వెంచర్ ప్రాంతానికి తీసుకెళ్లాడు.అక్కడ ముగ్గురూ కలిసి మద్యం సేవించిన అనంతరం రాత్రి సమయంలో డబ్బులు అప్పుగా ఇవ్వకపోవడం తో గొడవకు దిగారు. ముందుగా రచించిన పథకం ప్రకారం ఫూర్ఖాన్ మరియు ఆరిఫ్ కలిసి సాయి కుమార్‌పై దాడి చేశారు. ఫూర్ఖాన్ సిమెంట్ రాయితో సాయి కుమార్ తలపై బలంగా కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.హత్య అనంతరం నిందితులు మృతుడి వద్ద ఉన్న బంగారు తాయెత్తు, బంగారు చెవి కమ్మ, ముక్కుపుడకలను తీసుకున్నారు. అనంతరం నిందితులు మృతుడి హోండా ఆక్టివా స్కూటీ మరియు సెల్ ఫోన్ తీసుకొని అక్కడి నుండి పరారయ్యారు. తమపై అనుమానం రాకుండా రక్తపు మరకలు అంటిన బట్టలను దాచిపెట్టి, విజయవాడకు పారిపోయి దోచుకున్న బంగారాన్ని అమ్మేందుకు ప్రయత్నించారు. అయితే పోలీసులు సాంకేతిక ఆధారంగా నిందితులను గుర్తించి ఈ రోజు ఉదయం విజయవాడ లో అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి రిమాండుకు పంపనైనది

స్వాధీనం చేసిన వస్తువులు ఒక బంగారు తాయెత్తు -- సుమారు 0.391 గ్రాములు

ఒక బంగారు ముక్కుపుడక -- సుమారు 0.131 గ్రాములులి ఒక బంగారు చెవి కమ్మ -- సుమారు 0.163 గ్రాములు (మొత్తం 6 గ్రాముల బంగారం )

లి సెల్ ఫోన్

ఈ కేసును నల్లగొండ డిఎస్పీ శివ రాం రెడ్డి పర్యవేక్షణలో 2 టౌన్ సీఐ రాఘవరావు ఆధ్వర్యంలో తిప్పర్తి ఎస్. ఐ శంకర్,రూరల్ ఎస్.ఐ సైదా బాబు,ఏ.ఎస్.ఐ అఫ్జల్ హెడ్ కానిస్టేబుల్స్ ,శ్రీనివాస్ రెడ్డి, శ్రీను,కానిస్టేబుల్స్ జానకిరాములు,రాం రెడ్డి, సునీల్, గుర్వా రెడ్డి, రాజు, ముజ్జు, సైదులు, నాగరాజు లను ఎస్పి అభినందించారు.

## ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్



**నల్లగొండ బ్యూరో, జూన్ 12 (వార్తా వేదిక సూర్య )**

ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేసింది. నల్లగొండ లోహానిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశం లో నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం తో చర్చించి ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బత్తినిభాస్కర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి రేణికుంట్ల రాజశేఖర్, రాష్ట్ర కార్యదర్శి ఇరుగు శ్రీరాం, రాష్ట్ర వెబ్ కన్వీనర్ కంచనపల్లివిజయ్‌కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు దోటి కిషన్ ప్రసాద్, జిల్లా కోశాధికారి నంద్యాల నర్సిరెడ్డి, మునుగోడు మండల అధ్యక్షుడు మిర్యాలమురళి, నల్లగొండ రూరల్ శాఖ ప్రధాన కార్యదర్శినిమ్మనగోటి రామకృష్ణ పాల్గొన్నారు.

## గట్టుపల నూతన ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన హిమబిందు

**గట్టుపల్,జూన్12.వార్త వేదిక సూర్య :**

గట్టుపల్ మండల నూతన ఎంపీడీవోగా హిమబిందు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆమె నిడమనూరు మండలం నుంచి బదిలీపై గట్టుపల్‌కు వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఆమెకు స్వాగతం పలికారు. మండల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తానని హిమబిందు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది సహకారంతో మండల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీఓ సునీత, మధుసూదన్ రావు, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## శ్రీ సీత రామ చంద్ర స్వామి ఆలయాన్నీ దర్శించుకున్న వడ్త్య రమేష్

**దేవరకొండ జూన్ 12 (వార్త వేదిక సూర్య):-**



ఈ రోజు పి ఏ పల్లి మండలం పెద్ద గట్టు లో కొలువైన శ్రీ శ్రీ సీతా రామ చంద్ర స్వామి ఆలయాన్నీ దర్శించుకున్న ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ అనంతరం వారిని శాలువాతో సత్కరించారు పెద్దగట్టు బి.ఆర్.ఎస్ మాజీ సర్పంచ్ నరేందర్ ఆహ్వానం మేరకు వారి నివాసంలో టి - సేవించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీ .ఆర్.ఎస్ మాజీ సర్పంచ్ నరేందర్ నాయక్ కిలారి కొండల్ యాదవ్, సత్యనారాయణ, మొతలాల్ హర్జా బి.ఆర్.ఎస్ ఉద్యమ నాయకులు దుద్య నాయక్,సురేష్ వేంకన్నా, రాము, బి.ఆర్.ఎస్ మల్లపురం మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మురళి అజ్మపురం మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, బి ఆర్ ఎస్ అజ్మపురం మాజీ సర్పంచ్ రామకృష్ణ,వడ్డిపట్ల ఉమ్మడి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ రామావత్ అమృ నాయక్ , పట్టం గండి బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ జబ్బర్ లాల్ నాయక్, నక్కల పెంట తండ మాజీ బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జోహార్ నాయక్,లక్ష్మణ్, అరుణ్‌పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తకు ఆర్థిక సహాయం

**దేవరకొండ జూన్ 12 (వార్తా వేదిక సూర్య):-**




ఈ రోజు పి ఏ పెద్ద గట్టు కు చెందిన బి ఆర్ ఎస్ కార్యకర్త కటేబోయిన చిన్న మల్లయ్య కి కొన్ని రోజుల క్రితం హైద్రాబాద్ లోని ప్రవైట్ హాస్పిటల్ ఓపెన్ హార్ట్ చికిత్స పొంది తమ నివాసం పెద్దగట్టు లో విశ్రాంతి తీసుకుంటున్న వారిని బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ పరామర్శించి వారి మెడిసిన్ కోసం 8000 రూపాయలు స్థానిక బి.ఆర్.ఎస్ మాజీ సర్పంచ్ నరేందర్ గారి చేతుల మీదగా అందజేశారు పెద్దగట్టు బి.ఆర్.ఎస్ నాయకులు కిలారీ కొండల యాదవ్ ఆహ్వానం మేరకు వారి నివాసంలో టి - సేవించడం జరిగింది

ఈ కార్యక్రమంలో బీ ఆర్.ఎస్ మాజీ సర్పంచ్ నరేందర్ నాయక్ కిలారి కొండల్ యాదవ్, సత్యనారాయణ, మొతలాల్ హర్జా బి.ఆర్.ఎస్ ఉద్యమ నాయకులు దుద్య నాయక్,సురేష్ వేంకన్నా, రాము, బి ఆర్ ఎస్ మల్లపురం మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మురళి అజ్మపురం మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గోవర్ధన్ యాదవ్, వార్డు సభ్యులు సైదులు, బి ఆర్ ఎస్ అజ్మపురం మాజీ సర్పంచ్ రామకృష్ణ,వడ్డిపట్ల ఉమ్మడి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ రామావత్ అమృ నాయక్ , పట్టం గండి బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ జబ్బర్ లాల్ నాయక్, నక్కల పెంట తండ మాజీ బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జోహార్ నాయక్,లక్ష్మణ్, అరుణ్‌పాల్గొన్నారు.

# నేత్రదానం అన్ని దానాల కన్నా గొప్పది

**నల్లగొండ బ్యూరో, జూన్ 12 (వార్తా వేదిక సూర్య )**



లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ ఐ డొనేషన్ సెంటర్ ఆధ్వర్యంలో 398 వ నేత్రదాన సేకరణ జరిగినది. 790 కార్నియా అను కంటిపొరల సేకరణ ద్వారా, దాదాపుగా 790 మంది కార్నియా అంధులకు కంటిచూపును ప్రసాదించే మహోన్నతమైన అవకాశం మాకు కలిగినదని ఐ డొనేషన్స్ సెంటర్ మేనేజర్ డాక్టర్ పుల్లారావు తెలిపారు. నల్గొండ పట్టణంలో సీనియర్ జర్నలిస్టుగా పనిచేస్తున్న కీ.శే. పాలకూరి శేఖర్ గౌడ్ శుక్రవారం ఉ 8.30 గం లకు హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రి లో స్వర్గస్తులు కాగా, వీరి పార్థివ దేహాన్ని మధ్యాహ్నం 2.30 గంటలకు తన స్వగ్రామమైన అన్నేపర్తి కు తీసుకురావడం జరిగింది. ఐబిసీ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్, లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ అవయవదాన కమిటీ సభ్యులు ఏచూరి భాస్కర్ శైలజ సూచన మేరకు వీరి కుటుంబ సభ్యుల అంగీకారంతో మ. 3.30గం లకు నేత్రదానం జరిగినది. తమ మిత్రుడి మరణం ఎంతో బాధాకరమైనదని, ఇటువంటి విషాదకరమైన సందర్భంలో కూడా వీరి కుటుంబ సభ్యులందరూ ముందుకు వచ్చి మానవతా దృక్పథంతో స్పందించి నేత్రదానం చేయించడం ఎంతో గర్వించదగ్గ విషయమై ఏచూరి శైలజ భాస్కర్ తెలిపారు. ప్రతి నేత్రదానం ఇద్దరి నుండి నలుగురు కార్నియల్ అంధులకు కంటిచూపును ప్రసాదిస్తుందని మరణానంతరం 6 నుండి 8 గంటలలోగా నేత్రదానం చేయించాలని ఒకవేళ పార్థివదేహాన్ని ఫ్రీజర్ బాక్స్ లో ఉంచినట్లయితే 15 గంటలలోగా నేత్రదానం చేయించాలని మేనేజర్ డాక్టర్ పుల్లారావు తెలిపారు.

నేత్రదాత కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నామని కంటికి కనిపించని దేవుడు కన్నా మరణానంతరం కూడా సమాజానికి ఉపయోగపడే విధంగా నేత్రదానం చేయించడం అత్యంత ఉన్నతమైనదని మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరనాథ్ కడిమి తెలిపారు. నేత్రదానం పై మరింత సమాచారం కొరకు తమ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ చిరునోముల ను 9948143299 నెంబర్ వద్ద సంప్రదించాలని ట్రస్ట్ చైర్మన్ లయన్ కెవి ప్రసాద్ తెలిపారు.

## సర్దార్ దుబ్బాక నరసన్న జన్మదిన వేడుకలు

**నల్లగొండ బ్యూరో, జూన్ 12 (వార్తా వేదిక సూర్య )**



నల్లగొండ జిల్లా ముద్దుబిడ్డ సర్దార్ దుబ్బాక నరసింహా రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు అల్పాహారం పంపిణీ చేశారు.ఆ తరువాత ఛాయా సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వారు ముందు ముందు రాజకీయంగా ఉన్నత పదవులు అధిగరోహించాలని ఆ పరమశివుని ఆయన అభిమానులు వేడుకున్నారు. నల్లగొండ పట్టణంలో ఉన్నటువంటి నిర్మల అనాథ మానసిక వికలాంగుల ఆశ్రమం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్ల పంపిణీ చేసారు. అనంతరం దుబ్బాక నరసింహ రెడ్డి క్యాంపు కార్యాలయం లో దుబ్బాక యువసేన ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసారు. ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ముందు ముందు ఎన్నో జరుపుకోవాలని ఆ పరమశివుని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ జిల్లపల్లి పరమేష్,ఆదిమల్ల శంకర్ ముంతాజ్ అలీ, సుంకిరెడ్డి వెంకటరెడ్డి చర్లపల్లి గౌతం,పగిళ్ల శివ జహంగీర్, మర్రి మదన్ పగిళ్ల రాజు, బెల్లంకొండ సురేష్,ఆకటి సైదులు, మండలి శంకర్ మనిమద్దే పరమేష్, సందీప్ బాలకృష్ణ,మంజునాథ్, రాజేష్ పాల్గొన్నారు.

## దళితులు మతం మారిన సామాజిక వివక్షను ఇంకా ఎదుర్కొంటున్నారు : జస్టిస్ కె. జి.బాలకృష్ణన్

**నల్లగొండ బ్యూరో, జూన్ 12 (వార్తా వేదిక సూర్య )**

సూర్యాపేట రూరల్ మండల కేంద్రం, కేసారం గ్రామం లో బేతెస్థ ప్రార్థన మందిరం నందు పాస్టర్స్ సమావేశంలో బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ.. మతం మారిన దళిత క్రైస్తవులకు వివక్ష తప్పట్లేదు అని, ఆర్థికంగా, రాజకీయం గా వెనుకనే ఉన్నామని, రిజర్వేషన్ల అమలుపై కేంద్రం నియమించిన సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, జస్టిస్ కేజీ బాలకృష్ణన్ కమిషన్ నుకు గడువు పెంచాలని, గ్రామ స్థాయిలో కి వచ్చి సమగ్ర విచారణ జరిపి ముస్లిం, సిక్కు, బౌద్ధ మతం వారికి ఎస్సీ హోదా కల్పించినట్టే క్రైస్తవ మతం మారిన దళితులకు ఎస్సీ హోదా కల్పించాలని.ఈ అంశాలపై దాదాపు నాలుగేళ్ల పాటు సుదీర్ఘ అధ్యయనం చేసిన కూడ గ్రామ స్థాయిలో సమగ్ర విచారణ జరుగలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నామన్నారు. జస్టిస్ కేజీ బాలకృష్ణన్ కమిషన్ నివేదికపై దేశవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొన్నది. మతం మారిన తర్వాత కూడా దళితులు సామాజిక వివక్షను తీవ్రంగా ఎదుర్కుంటున్నారు అని గతం లో రంగనాథ్ మిశ్ర కమిషన్ ఆరా తీసిందని గుర్తు చేస్తూ. రాజకీయాలకు అతీతంగా రాజ్యాంగ బద్ధంగా సమన్యాయం చేయాలని, 1950 నాటి రాజ్యాంగం ఉత్తర్వుల ప్రకారం హిందూ, సిక్కు, బౌద్ధ మతం వారికి ఎస్సి హోదా కల్పించినట్లు క్రైస్తవులకు కూడా వర్తింప చేయాలి క్రైస్తవ మతాల్లో కుల వ్యవస్థ లేదంటూ ఇప్పటికే సుప్రీంకోర్టులో కేంద్రం తప్పుడు అఫిడవిట్ దాఖలు చేసిందనీ దాన్ని వెనక్కి తీసుకొని క్రైస్తవులకు న్యాయం చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమం లో సువార్త చర్చ్ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్ పాస్టర్ సీ. హెచ్. శ్యాంప్రసాద్, సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు యల్క ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# నిందితుడి పై జ్యుడీషియల్ విచారణ జరిపి ఉరిశిక్ష విధించాలి

### విశ్వహిందూ పరిషత్ నల్గొండ జిల్లా కార్యదర్శి జూకురు సంపత్ వర్మ

**నల్లగొండ బ్యూరో, జూన్ 12 (వార్తా వేదిక సూర్య )**



ఖమ్మం పట్టణంలో 12 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం చేసి హత్యాయత్నం చేసిన నిందితుడు మహ్మద్ గౌస్ పాషా ను కఠినంగా శిక్షించాలని, అలాగే బాలిక కుటుంబాన్ని ఆదుకోవాలని విశ్వహిందూ పరిషత్ నల్గొండ జిల్లా కార్యదర్శి జూకురు సంపత్ వర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్గొండ పట్టణం లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాలికపై జరిగిన హత్యాచారాన్ని తీవ్రంగా ఖండించారు. బాధిత బాలిక కు ప్రభుత్వ ఖర్చులతో మెరుగైన వైద్యం అందించాలని అలాగే బాలిక కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. తక్షణ ఖర్చుల కింద బాలిక కుటుంబానికి పది లక్షల రూపాయలు ఇవ్వడంతో పాటు బాలిక కుటుంబంలో అర్హులైన ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. నిందితుడు మహ్మద్ గౌస్ పాషా పై జ్యుడీషియల్ విచారణ జరిపి ఉరిశిక్ష విధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నుమహిళలపై ఇలాంటి అత్యాచారాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చట్టాలను మరింత కఠినం చేయాలని , నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో విశాఖపట్నం నగర అధ్యక్షులు రాయల కృష్ణయ్య, కార్యదర్శి దాసోజు విజయ్ కుమార్, నగర సేవా ప్రముఖ్ రామలింగయ్య, పూర్వ నగర కార్యదర్శి దుస్సా కళ్యాణ్ కుమార్, భజరంగ్ దళ్ నగర కన్వీనర్ గడ్డం శంకర్, జిల్లా సత్సంగ్ ప్రముఖ్ బల్లెం యాదగిరి, అనంత్ బలదేవ్, నరేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## సిట్రస్ సెమినార్ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**దేవరకొండ జూన్ 12 (వార్త వేదిక సూర్య):-**



నేడు నల్లగొండ జిల్లాలోని పోలీస్ ఆడిటోరియంలో బత్తాయి రైతు పరస్పర సహాయక సహకార సంఘం లిమిటెడ్ జిల్లా వారి ఆధ్వర్యంలో జరిగే తెలంగాణ రాష్ట్ర సిట్రస్ సెమినార్ కార్యక్రమాన్ని బత్తాయి, నిమ్మ, పండ్ల తోటల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కొండమల్లేపల్లి ఉద్యానవన పరిశోధన కేంద్రం సీనియర్ సైంటిస్టులు డాక్టర్ ఆర్. రాజా గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బత్తాయి, నిమ్మ పండ్ల తోటలో నెలకొన్న సమస్యలు సాగు విధానంలో రైతులు ఎదుర్కొన్నటువంటి సమస్యల పరిష్కారం కోసం, పండ్ల తోటల సాగు పెంపు కోసం మరియు ఎఫ్. పి. ఓ అమలు చేసేందుకు ఈ సిట్రస్ సెమినార్ కార్యక్రమానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాల్లో ఉన్నటువంటి ఉద్యానవన పరిశోధన ఉన్నతాధికారులు, సైంటిస్టులు, వస్తున్నారని ఇట్టి సెమినార్కు రైతులు హాజరై సైంటిస్టులు ఇచ్చే సలహాలు, సూచనలు, పంటల ప్రణాళికలు, సాగు విధానంలో మెలకువలపైన అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఈ సెమినార్లో బిందు సేద్యం ద్వారా నీటిని ఉపయోగించే పద్ధతి, మైక్రో ఇరిగేషన్ టెక్నిక్, విత్ ఆటో మేషన్ పద్ధతి వాటిపై అవగాహన కల్పిస్తారని అధిక సంఖ్యలో రైతులు పాల్గొని అధికారులు ఇచ్చే సూచనలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం

**- చట్టాలపై మహిళలకు విస్తృత అవగాహన!**

**ఆలేరు నియోజకర్గం/వార్త వేధిక సూర్య :-.** ఆత్మకూరు మండల కేంద్రంలోని మండల సమాఖ్య భవనంలో శుక్రవారం (12-06-2026) ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఏపీఎం నరసింహ అధ్యక్షతన, "మంచి పరిసరాల విద్యాభివృద్ధి సంస్థ" ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా హాజరైన 'నీడ్స్' స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ.. సమాజంలో మహిళలు, వెనుకబడిన వర్గాల హక్కుల రక్షణకు చట్టాలపై అవగాహన ఎంతో అవసరమన్నారు. బాల కార్మిక నిరోధక చట్టం, మహిళా రక్షణ చట్టాలు, ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ చట్టాల గురించి ఆయన మహిళలకు క్లియర్‌గా వివరించారు.దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరికీ సమాచార హక్కు చట్టం, ఉచిత న్యాయ





సహాయంపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. నిరుపేదలకు ఉచిత న్యాయ సహాయం అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 15100 ప్రాధాన్యతను, అలాగే జిల్లా మరియు మండల న్యాయసేవా అధికార సంస్థల పనితీరును, వాటి ద్వారా పొందే ఉచిత న్యాయ సేవలను మహిళలకు కూలంకషంగా వివరించి చైతన్యపరిచారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఏపీఎం నరసింహతో పాటు సంఘ బంధం అధ్యక్షులు పల్లవి, రజిత, మానస, సరిత, ఐలమ్మ, ఇంద్రజ, కల్పన, సుశీల మరియు మహిళా సంఘాల ప్రతినిధులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గంధమల్ల లింగస్వామి మండిపాటు

**మోటకొండూరు,జూన్ 13(వార్త వేధిక సూర్య):-** ప్రైవేట్ పాఠశాలల్లో అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమేనని బహుజన్ సమాజ్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధమల్ల లింగస్వామి మండిపడ్డారు. మోటకొండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి స్వయంగా పర్యవేక్షిస్తున్న విద్యాశాఖలోనే ఇలాంటి అక్రమాలు జరగడం ప్రభుత్వం యొక్క పనితీరుకు అద్దం పడుతోందని విమర్శించారు. ప్రైవేట్ విద్యాసంస్థలు లక్షల్లో డొనేషన్లు వసూలు చేస్తూ అడ్డగోలుగా దందా సాగిస్తున్నాయని, వాటిని వెంటనే కంట్రోల్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ప్రైవేట్ పాఠశాలల ఫీజుల వివరాలను ప్రభుత్వమే ఖరారు చేస్తూ తక్షణమే సరికొత్త జీవో ( జారీ చేయాలి,నిబంధనలను మించి ఫీజులు వసూలు చేసే యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలి.ప్రైవేట్ స్కూళ్లలో కనీస సౌకర్యాలు ఉండేలా చూడటంతో పాటు, అక్కడ పనిచేసే టీచర్ల విద్యార్హతలను కూడా అధికారులు నిరంతరం తనిఖీ చేయాలనీ డిమాండ్ చేశారు.



# ఆత్మకూరు లో ఫ్రైడే -- డ్రై డే" కార్యక్రమం

**ఆత్మకూరు(ఎం), జూన్ 12 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో "ఫ్రైడే -- డ్రై డే" కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ మాట్లాడుతూ, ఇంటి పరిసరాల్లో ,ఇతర ప్రాంతాల్లో నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండటం వల్ల దోమలు పెరిగి, వాటి లార్వా నీటిలో అభివృద్ధి చెందుతాయని తెలిపారు. అలాంటి నీటిని వినియోగించడం లేదా దోమల ప్రభావానికి గురికావడం వల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అందువల్ల గ్రామ ప్రజలు తమ ఇళ్లలో, పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు. అలాగే తడి చెత్తను, పొడి చెత్తను వేర్వేరుగా ఉంచి గ్రామపంచాయతీ సేకరించే ట్రాక్టర్‌లో మాత్రమే వేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ



తమ ఇంటి చుట్టూ పరిశుభ్రత పాటిస్తూ పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు మహిళలు సిబ్బంది, గ్రామ కార్యదర్శి అంబోజు శేఖర్, వార్డు సభ్యుడు బూడిద శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ సాగర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బారాస నాయకులు



**మోత్కూరు, జూన్ 12 ( వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ జన్మదినం పురస్కరించుకొని హైదరాబాద్ ఆయన నివాసంలో భారాస మండల నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ సాగర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజు దోపిడిని అరికట్టాలి

**- ఏఐఎస్ఎఫ్**

**మోత్కూరు, జూన్ 12 ( వార్త వేదిక సూర్య ):** ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజు దోపిడిని అరికట్టాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్). జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో విద్యారంగ సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం ఆ సంఘం జిల్లా నాయకులు జిట్ట గౌతమ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో ఎల్ కే జి. నుంచి పదవ తరగతి వరకు ఫీజు నియంత్రణ లేకుండా ఇష్టారాజంగా ప్రవేట్ పాఠశాలలో యాజమాన్యాలు ఫీజులు వసూలు చేస్తున్నారని, దీనితోపాటు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా స్టేషనరీ యూనిఫామ్ అమ్ముతున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. . అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు పెరుగుపరచాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్.ఎస్.వి. జిల్లా కోఆర్డినేటర్ ప్రవీణ్ రెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి నయీమ్, వి.జె.ఎస్ జిల్లా అధ్యక్షులు గోపి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సూరారం జానీ, ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షులు బుర్రు అనిల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు చిప్పలపల్లి నవీన్, యాస సుధాకర్ రెడ్డి, సువ్వి కరుణాకర్, జిట్ట జై వీర్,వి.జే.ఎస్.అధ్యక్షులు చెరుకు శివరాజ్, బిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు జంగ శివ తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలకు దరఖాస్తుల ఆహ్వానం

**- డైరెక్టర్ డి. నాగరాజ కుమార్**

**నల్లగొండ బ్యూరో, జూన్ 12 (వార్తా వేదిక సూర్య ) :** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో బి . ఐ.ఆర్.ఇ.డి ఇన్స్టిట్యూట్, రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ డి. నాగరాజ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 1.ఏ.సి & రిఫ్రిజిరేటర్ రిపేర్, 2.ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, 3.సి.సి.టీవి రిపేర్,కోర్సుల్లో శిక్షణ అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ శిక్షణ 2026 జూలై 1 వ తేదీ నుండి ప్రారంభం కానుందని తెలిపారు. శిక్షణ పొందే అభ్యర్థులకు ఉచిత వసతి (హాస్టల్), ఉచిత భోజనం, పూర్తిగా ఉచిత శిక్షణ సౌకర్యాలు కల్పించబడతాయని వెల్లడించారు.




# ఫీజుల పెంపును ఉపసంహరించుకోవాలి

**- జిల్లా రెవెన్యూ అధికారి ఆర్. దశరథ్ కి డీవైఎఫ్ఐ వినతిపత్రం అందజేత**

**నల్లగొండ బ్యూరో, జూన్ 12 (వార్తా వేదిక సూర్య ) :** టీజీపీఎస్సీ ఉద్యోగ దరఖాస్తుల ప్రాసెసింగ్ ఫీజులను భారీగా పెంచడాన్ని నిరసిస్తూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం లో నల్గొండ జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) ఆర్. దశరథ్ కి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ, తెలంగాణలో లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని, అలాంటి పరిస్థితుల్లో టీజీపీఎస్సీ ప్రాసెసింగ్ ఫీజును రూ.200 నుండి రూ.1,000 కు పెంచడం యువతపై అదనపు ఆర్థిక భారం మోపడమేనని అన్నారు. ఇప్పటికే నిరుద్యోగులు కోచింగ్ ఫీజులు, పుస్తకాల కొనుగోలు, ప్రయాణ ఖర్చులు తదితర వ్యయాలతో ఇబ్బందులు పడుతున్నారని, ఫీజుల పెంపు వల్ల పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన యువత ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అవకాశాలు కూడా దెబ్బతింటాయని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో డీవైఎఫ్ఐ నాయకులు గుణాలపురి బాలరాజు,బుర్గు గోపి,లింగరాజు,సాయి పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శనివారం
జూన్ 13, 2026
సంపుటి : 2, సంచిక : 24
Follow:




# వి.ఆర్ ఏ లకు సమస్యలను పరిష్కరించాలి



**మోత్కూరు, జూన్ 12 ( వార్త వేదిక సూర్య):** వి.ఆర్.ఏ వారసులకు నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వి.ఆర్.ఏ వారసుల సంఘం మండల అధ్యక్షులు జక్కుల ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం జీవో నెంబర్ 81,85 ప్రకారం వీఆర్ఏలకు వివిధ శాఖలలో సద్దుబాటు చేశారని తెలిపారు. 61 సంవత్సరం దాటిన వీఆర్ఏ వారి వారసులకు 3797 మందికి జీవో 85 ప్రకారం వారి విద్యార్వత లకు అనుగుణంగా ఉద్యోగాలు కల్పిస్తామని జీవో ఇచ్చిన కొద్ది రోజులకే ప్రభుత్వ మారిందన్నారు. ఈ జీవోను అమలు చేయాలని ఎమ్మెల్యే స్థాయి నుంచి ముఖ్యమంత్రి వరకు వినతి పత్రాలు అందజేసినప్పటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్ఏ లకు నెలసరి వచ్చే 10,500 వేతనాలు కూడా రాష్ట్రంలో అంతట ఇస్తున్నప్పటికీ మోత్కూరు ఎస్ టి ఓ పరిధిలోని ఆత్మకూరు(ఎం), గుండాల, అడ్డగూడూరు, మోత్కూరు మండలాలకు గత మూడు నెలల నుంచి రాకపోవడం వల్ల ప్రేమ ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకపక్క తహశీల్దార్ కార్యాలయంలో అధికారులతో పని ఒత్తిడి జరుగుతుందని, మరోపక్క వేతనాలు రాక పోవడంతో ఇంట్లో కోట గడవని ఆర్థిక పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి 3 నెలల వేతనాలను వెంటనే చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో ఆయన వెంట వారసుల సంఘం నాయకులు బత్తిని కిషోర్, గొడుగు మత్స్య గిరి, అంబటి ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీజింగ్ ఎత్తివేసి దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ దళిత బంధు లబ్ధిదారులు వినతి



**మోత్కూరు, జూన్ 12 (వార్త వేదిక సూర్య):** దళితుల సంక్షేమ కోసం గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం. ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం క్రింద రెండో విడతలో మంజూరైన నిధులను వెంటనే విడుదల చేయాలని దళిత బంధు లబ్ధిదారులు బారాస యువజన విభాగం రాష్ట్ర నాయకులు డాక్టర్ బుషి పాక గణేష్. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న ఈ దళిత బంధు నిధులు విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు దళిత బంధు లబ్ధిదారులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ దళిత ఆర్థిక అభివృద్ధికి చేయూత అందించేందుకు 2023 లో అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి లబ్ధిదారునికి 10 లక్షల రూపాయలను దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టడంతో పాటు లబ్ధిదారులందరికీ అందజేయాలని కలెక్టర్ బ్యాంకు ఖాతాలో 3లక్షల రూపాయలను జమ చేసిందని తెలిపారు. ఈ దళిత క్రింద కలెక్టర్ బ్యాంక్ ఖాతాకు జమ చేసిన కొద్ది రోజులకే ఎన్నికల కోడ్ వచ్చిందని ఈ డబ్బులు కలెక్టర్ ఫ్రీజింగ్ చేశారన్నారు. ఈ డబ్బులను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కొన్ని జిల్లాలలో దళిత బంధు నిధులను విడుదల చేశారని, యాదాద్రి కలెక్టర్, తుంగతుర్తి ఎమ్మెల్యే విడుదల చేయకుండా అడ్డుపడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు గణేష్ తెలిపారు. ఈ విషయంపై గత ఏడాది జనవరి 28 న రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఎండి తీసుకెళ్లగా ఆయన కలెక్టర్లకు ఆర్డినెన్స్ జారీ చేశారని మంత్రికి వివరించగా ఆయన సానుకూలంగా స్పందించి ఈ నెల చివరిలోగా ఈ నిధులను విడుదలయ్యే విధంగా చూస్తానని భరోసా ఇచ్చినట్లు గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి కలిసిన వార్లు ఇ.నాగరాజు. ఇరుగు లక్ష్మణ్, వంగాల పవన్, పోలేపాక సందీప్ తదితరులు పాల్గొన్నారు.




# డ్రై డే- ఫ్రైడేని సమర్థవంతంగా నిర్వహించాలి

## డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ అనురాగ్ జయంతి






**యాదగిరిగుట్ట జూన్ 12 (వార్త వేదిక సూర్య) :** వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లాల్లో ప్రతివారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీ 7వ వార్డులో నిర్వహించిన "డ్రై డే ఫ్రైడే" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పాల్గొన్నారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లాలో ప్రతి వారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అని అన్నారు. ఇళ్లలోని నీటి ట్యాంకులు, పాత డబ్బాలు, పాత్రలు వంటి వాటిలో నిల్వ ఉండే నీటిని పూర్తిగా తొలగించి శుభ్రపరచాలని సూచించారు. అలాగే కూలర్లను తరచుగా శుభ్రం చేయడం కొబ్బరి చెక్కలు, పాత టైర్లు వంటి వ్యర్థాలను తొలగించడం ద్వారా దోమల పెరుగుదలను అరికట్టవచ్చన్నారు. ప్రతి కాలనీలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడంతో పాటు దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా డెంగ్యూ వ్యాధికి కారణమయ్యే దోమలు శుభ్రమైన నిల్వ నీటిలోనే పెరుగుతాయని, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాలనీలలో ఉన్న ఓపెన్ డ్రైనేజీలలో ఆయిల్ బాల్స్ వేయాలని అధికారులకు సూచించారు. దోమల నివారణ చర్యలను నిరంతరం కొనసాగించాలని చెప్పారు. అనంతరం కాలనీలో అసంపూర్తిగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించి, మున్సిపల్ సిబ్బందితో వీలైనంత త్వరగా డ్రైనేజీ వ్యవస్థ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, వైస్ చైర్మన్ బరిగే రమ్య రామచందర్, కౌన్సిలర్లు బోడ రాధా, బూడిద మధు, కాటబత్తిని స్వప్న ఆంజనేయులు, పేర బోయిన సత్యనారాయణ, ముక్కెర్ల మల్లేష్, డాక్టర్ పావని, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షులుగా శివార్ల శ్రీనివాస్ యాదవ్

**మోత్కూరు, జూన్ 12 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాజ్యాధికార పార్టీ మోత్కూరు మండల అధ్యక్షులుగా మున్సిపల్ కేంద్రానికి చెందిన శివార్ల శ్రీనివాస్ యాదవ్ నియమితులయ్యారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నర్సింహులు చేతుల మీదుగా శ్రీనివాస్ యాదవ్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహులు మాట్లాడుతూ మోత్కూరు మండలంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. బీసీలకు రాజ్యాధికారమే ధ్యేయంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆవిర్భవించిందని పేర్కొన్నారు. అనంతరం నూతన అధ్యకులుగా నియమితులైన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని, బీసీల హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు .తన నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్నకు,జిల్లా అధ్యక్ష, కార్యదర్శులకు,నాయకులకు శ్రీనివాస్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.



# మున్సిపల్ వైస్ చైర్మెన్ వెంకన్న గుప్తాకు ఆత్మీయ సన్మానం

**మోత్కూరు, జూన్ 12 ( వార్తా వేదిక సూర్య):** రాష్ట్రంలో ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన ఆర్యవైశ్య ప్రజా ప్రతినిధులకు శుక్రవారం హైదరాబాద్ లోని సామ సరస్వతి గార్డెన్ లో ఆత్మీయ అభినందన సన్మానం నిర్వహించారు. ఈ సన్మానం కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తాను మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ గుప్తా ఆత్మీయ సన్మానం చేసి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెంకటేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు సామాజిక సేవ కార్యక్రమాలతో పాటు రాజకీయంగా ఎదగాలని సూచించారు.

అనంతరం వైస్ చైర్మెన్ వెంకన్న గుప్తా మాట్లాడుతూ రాష్టస్థాయిలో ఆర్యవైశ్యులు సన్మాన కార్యక్రమానికి తనను ఆహ్వానించి ప్రశంస పత్రం అందజేయడం సంతోషంగా ఉ ఒదన్నారు. తనను సన్మానం చేసిన మాజీ మంత్రి టీజీ వెంకటేష్ కు రాష్ట ఆర్య వైశ్య ప్రతినిధులకు వెంకన్న గుప్తా కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ ప్రజలు సుభిక్షం



**మోత్కూరు, జూన్ 12 ( వార్త వేదిక సూర్య):** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ ప్రజలు సుభిక్షం ఉంటున్నారని భాజపా మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 12 సంవత్సరాల ప్రజా సేవా పాలన పురస్కరించుకొని బాజపా మండల నాయకులతో కలిసి "చాయ్ పే చర్చ" కార్యక్రమాన్ని శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలు దేశ ప్రగతికి ఎన్నో సంస్కరణలను తీసుకువచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశం, గుంటి సతీష్,నర్సింగ్ మహేష్, మండల,పట్టణ నాయకులు పత్తి బసవ శివ, బండ నర్సింహ్మా,,ఇట్టబోయిన ఆంజనేయులు, నాయిని ఉపేందర్, బత్తిని సతీష్, ముక్కముల గణేష్,శివ, నరేందర్, వెంకటేష్,నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**